

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





దుర్యోధనుడిగా డిప్యూటీ స్పీకర్ రఘురామ.. పడిపడి నవ్విన చంద్రబాబు..పవన్

-అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :


సంపుటి : 24 | సంచిక : 24 | ది. 21-3-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# మాట నిలబెట్టుకుంటున్నాం...30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం

- వర్గీకరణపై అపోహలు అవసరం లేదు, ఏ ఒక్కరికీ నష్టం జరగదు
- ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ
- 2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు
- ఎస్సీల హక్కులు, గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం
- అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం
- 42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం
- శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం



**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఆ మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశామని తెలిపారు. 1995లో తాను మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ తన హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో గురువారం సీఎం ప్రసంగించారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని నిర్ణయించామని, 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని వివరించారు. బడుగు, బలహీన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బుడగ జంగాలను కూడా ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మాదిగ దండోరా పేరుతో మందకృష్ణ పోరాడారు..**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా అసమానతలపై పోరాడాల్సి రావడం బాధాకరం. నేటికీ కొందరు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. మాదిగలకు అన్యాయం జరిగిందని, మాదిగ పేరు చెప్పేందుకు కూడా కొందరు వెనకాడుతున్నారనే ఉద్దేశంతో మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ పెట్టి మందకృష్ణ పెద్ద ఉద్యమం చేశారు. నేను వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వారు డిమాండ్లు సమంజసమని భావించి 10.09.1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాం. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 28.05.1997న నివేదిక ఇచ్చింది. సమాజంలో అసమానతలు తొలగి, పేదరికం లేని సమాజం లక్ష్యంగా 1997, జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తూ ఉత్వర్తులు ఇచ్చాం. నవంబర్ 30, 1999న నాటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దీంతో మాదిగలు, ఉప కులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. అయితే వర్గీకరణ అంశం కోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం ఒక్క పార్లమెంటుకే ఉందని 2004, నవబంర్ 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని స్పష్టం చేసింది. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఆగస్టులో సుప్రీం తీర్పు ఇచ్చింది. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడి ధర్మాసనం తీర్పును వెలువరించింది.

**నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా..** 30 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణకు నేను కమిటీ వేశాను. నాటి నుంచి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేంత వరకూ ఈ సుదీర్ఘ ప్రయాణంలో నేను భాగస్వామిని కావడం అరుదైన అవకాశంగా, నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. సామాజిక న్యాయం కోసం నేను చేసిన ఆలోచన సబబు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ద్వారా స్పష్టమైంది. ఎన్టీఆర్ సామాజిక న్యాయం కోసం అనునిత్యం తపించారు. దేశంలోనే మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత గృహాలు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్. దేశంలో మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ స్కూలు పెట్టింది కూడా ఎన్టీఆరే. నాడు ముఖ్యమంత్రిగా ఎస్సీల పట్ల వివక్షను నేను స్వయంగా చూశాను. ఆ రోజుల్లో తెలంగాణలో అయితే బాన్చత్ నీ కాళ్లు మొక్కుతా అనేవారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు నాకు చాలా సమయం పట్టింది. ఆనాడు బోర్లు, బావుల దగ్గర నీరు తీసుకునేందుకు ఎస్సీలను రానిచ్చేవారు కాదు. వారు చెప్పులు లేకుండా ఊర్లో తిరగాలి. టీ స్టాల్ దగ్గర గ్లాస్ లు వేరే పెట్టేవారు. ఇవన్నీ చూశాక నేను జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేశారు. రాష్ట్రంలో కుల వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో 25 మెమోలు, జీవోలు ఇచ్చాను.

# సోషల్ మీడియా పోస్టులు వ్యవస్థీకృత నేరమంటే ఎలా? : హైకోర్టు

- వ్యవస్థీకృత నేరం కిందకు వచ్చేవేమిటో చట్టం స్పష్టంగా చెప్పింది
- సోషల్ మీడియా పోస్టులను సైబర్ నేరంతో సమానంగా చూడలేం
- వీటిని 'మెటీరియల్ బెనిఫిట్'గా భావించలేం..
- ఈ మొత్తం వ్యవహారంలో స్పష్టత ఇవ్వండి
- పోలీసులను ఆదేశించిన హైకోర్టు
- ఈ నెల 26న తదుపరి విచారణ




**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులు వ్యవస్థీకృత నేరం కిందకు ఎలా వస్తాయని గౌరవ హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్) సెక్షన్-111 ప్రకారం ఆర్థిక నేరాలు, ఒప్పంద హత్యలు, కిడ్నాప్, దోపిడీ, భూ ఆక్రమణలు, మానవ అక్రమ రవాణా, తీవ్ర పర్యవసానాలుండే సైబర్ నేరాలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయని గుర్తు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియా పోస్టులు ఎలా వ్యవస్థీకృత నేర నిర్వచన పరిధిలోకి వస్తాయో చెప్పాలంది. పరువుకు నష్టం కలిగించేలా పెట్టిన పోస్టులను సైబర్ నేరంతో సమానంగా ఎలా చూడగలమో చెప్పాలంది. ప్రస్తుత కేసులో నిందితులు ఓ రాజకీయ పార్టీకి లబ్ధి చేకూర్చేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని, దీన్ని పర్‌సెప్షనల్ బెనిఫిట్ (అనుభూతి ద్వారా పొందే ప్రయోజనం)గా భావించగలమే తప్ప.. మెటీరియల్ బెనిఫిట్ (ద్రవ్య సంబంధిత ప్రయోజనం)గా భావించలేమంది. సోషల్ మీడియా పోస్టుల ద్వారా పిటిషనర్లు ఏ విధంగా ఆర్థిక, వస్తు తదితర రూపేణ ప్రయోజనం పొందారో చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని స్పష్టం చేసింది. వీటన్నింటిపైనా స్పష్టతనివ్వాలని రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26కి వాయిదా వేస్తూ గౌరవ న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి పోలీసులు వేర్వేరుగా నమోదు చేసిన పలు కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా విభాగం మాజీ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఇదే వ్యవహారంలో సోషల్ మీడియా యాక్టివిస్ట్ సిరిగిరెడ్డి అర్జున్‌రెడ్డి కూడా ముందస్తు బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలను జస్టిస్ విజయ్ బుధవారం విచారించారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం ద్వారా పిటిషనర్లు వ్యవస్థీకృత నేరానికి పాల్పడ్డారన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. ఈ పోస్టులు వ్యవస్థీకృత నేరం కిందకు ఎలా వస్తాయో చెప్పాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఆదేశిస్తూ విచారణను ఈ నెల 26కి వాయిదా వేశారు.

# వైసీపీకి మరో 8 మంది ఎమ్మెల్సీలు గుడ్ బై...!



**విజయవాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఏపీ లో ప్రతిపక్ష వైసీపీకి వరుస పెట్టి ఎదురు షాకులు తగలనున్నాయి. తాజాగా పల్నాడు జిల్లాకు చెందిన మర్రి రాజశేఖర్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఇప్పటికే రాజీనామా చేసిన వైకాపా ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి తమ రాజీనామాలను ఆమోదించాలంటూ ఆందోళనకు దిగడం చూస్తుంటే ఆ పార్టీ లో ఉండేందుకు మరి కొందరు సైతం ఇష్టపడడం లేదని తెలుస్తోంది. ఇక పైన చెప్పుకున్న ఎమ్మెల్సీలు అంతా మండలి ఛైర్మన్ మోషేనురాజును ఆయన కార్యాలయంలో కలిసి తమ రాజీనామా సంగతి తేల్చాలని పట్టుబట్టారు. తమ రాజీనామాలు ఆమోదించాలని వీరు మండలి లోనూ పట్టుబట్టారు. వీరంతా రాజీనామాలు చేసి సుమారు ఆరేడు నెలలు అవుతోంది. వీరితో పాటే రాజీనామా చేసిన పోతుల సునీత.. ఆ తర్వాత మండలికి కూడా రావడం లేదు. ఇక బుధవారం మర్రి రాజశేఖర్ తన రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు ఇస్తున్న టైంలో కొందరు వైసీపీ ఎమ్మెల్సీ లు కూడా అక్కడే లాబీల్లో అటూ ఇటూ తిరిగారు. వీరిలో వీరు తర్వాత పడే వికెట్లు ఎవరివి అంటూ చర్చించుకున్నారు. గతేడాది నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేసినా అవి ఇంకా ఆమోదం పొందలేదని .. అందుకే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్న మరి కొందరు కూడా కొంత కాలం వేచి చూద్దామా ? వద్దా ? అన్న చర్చల్లో ఉన్నారని తెలుస్తోంది. మర్రి రాజశేఖర్ టీడీపీ లో చేరేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా ఆమోదం పొందిన వెంటనే మరి కొందరు సైతం పార్టీకి .. పదవుల కు రాజీనామా లు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. తాము రాజీనామాల కు రెడీగా ఉన్నామని ఇప్పటికే కూటమికి సంకేతాలు పంపారని తెలిసింది. ఇలాంటి ఎమ్మెల్సీలు సుమారు 8 మంది వరకూ ఉన్నారనే చర్చ మండలి వర్గాల్లో నడుస్తోంది.

# చిక్కుల్లో పవన్ కళ్యాణ్..? చంద్రబాబు పైనే భారం వేసిన జనసేన..!



**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** ఏపీలో ఓ కీలక అంశంలో అటవీశాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. అయితే ఇందులో ముందునుయ్యి, వెనుక గొయ్యిలా పరిస్థితి ఉంది. ఈ వ్యవహారంలో దూకుడుగా వెళ్తే జనం నుంచి ఇబ్బందులు తప్పవు. అలాగే సైలెంట్ గా ఉంటే సుప్రీంకోర్టు ఊరుకోదు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఈ వ్యవహారంలో సీఎం చంద్రబాబు పైనే భారం వేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే కొల్లేరు సరస్సు కొన్నేళ్లుగా తీవ్రంగా కబ్జాలకు గురైంది. దీంతో కొల్లేరులోకి వెళ్లాల్సిన జల ప్రవాహాలకు ఆటంకం కలిగి వరదలు వచ్చే పరిస్థితి ఎదురైంది. దీంతో 2006లో అప్పటి సీఎం వైఎస్సార్ సుప్రీంకోర్టు ఆదేశాలతో కొల్లేరు ఆపరేషన్ చేపట్టారు. వేల సంఖ్యలో చేపల చెరువు గట్లను నాటు బాంబులతో పేల్చేశారు. అయితే ఆ తర్వాత ఈ ఆపరేషన్ నెమ్మదించింది. కానీ సుప్రీంకోర్టులో తాజాగా ఓ పిటిషన్ రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. 3 నెలల్లో ఆక్రమణలు తొలగిస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో మాత్రం వేగంగా అడుగులు వేయలేకపోతోంది. ఇలాంటి సమయంలో అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ కూడా చిక్కుల్లో పడ్డారు. కొల్లేరు ఆపరేషన్ పై ముందుకెళ్తే స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది. అలాగని సైలెంట్ గా ఉండిపోతే సుప్రీంకోర్టు ఊరుకునే పరిస్థితి లేదు. దీంతో ఈ భారం మొత్తాన్ని సీఎం చంద్రబాబుపైనే వేస్తూ ఆయన అనుభవంతో నిర్ణయం తీసుకుంటారంటూ జనసేన ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో అప్పట్లో కొల్లేరు ఆపరేషన్ ను విజయవంతంగా ఓ దశ వరకూ తీసుకెళ్లిన మాజీ సీఎం వైఎస్సార్ పైనా విమర్శలకు దిగింది. కొల్లేరు ప్రాంతంలో నెలకొన్న సమస్యాత్మక పరిస్థితులకు మూల కారణాలు అన్వేషించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భయానక రీతిలో నాటు బాంబులతో చెరువు గట్లు పేల్చేసిన విధానం నుంచి ఇప్పటివరకూ చోటు చేసుకున్న అన్ని పరిణామాల్ని తెలుసుకోవాలని తెలిపింది. సామాజిక పరిస్థితులు పట్టించుకోకుండా కోర్టులు, ప్రభుత్వాలు అప్పట్లో వ్యవహరించాయని చెప్పుకొచ్చింది. కొల్లేరు సమస్య సంక్లిష్టం కావడంలో వైఎస్సార్ నుంచి వైసీపీ వరకూ చూస్తే ప్రతి దశలో వారి రాజకీయ అవసరాలకు ఆడిన ఆటలే కారణంగా కనిపిస్తాయని జనసేన చెబుతోంది. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం అనే సిద్ధాంతం కలిగిన జనసేన పార్టీ కొల్లేరు వాసులతో వివిధ సందర్భాల్లో ఈ సమస్యపై చర్చించినట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశంపై సమతుల్యమైన పరిష్కారం దిశగా అధికారులతో, నిపుణులతో, ఆ ప్రాంతవాసులతో చర్చిస్తున్నట్లు తెలిపింది. ఒడిశాలోని చిల్కా సరస్సు విషయంలోనూ ఇటువంటి చిక్కులే ఎదురైతే అక్కడి ప్రభుత్వం అనుసరించిన విధానాలను సైతం అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని వెల్లడించింది. అయితే ఎన్నో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉందని ఆయన నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొల్లేరు సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని తెలిపింది. కొల్లేరుపై ఆధారపడ్డ వారి జీవనోపాధులను రక్షిస్తూనే, అక్కడి పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుందని వెల్లడించింది.

## Appeal notice

**IN THE COURT OF VII ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) : VIJAYAWADA**

A.S.187 OF 2016

Between

Pilla Kamala @ Kamala Kumari

--------Appellant

AND

P.Adinarayana (died) and others

**Respt No.8 :** Thothadi Nagamani wife of Satyanarayana @ Raju properties, R/o. Manikantha Real estates, Near Car shed, Madhurawada, Visakhapatnam

-------- respondent No.8

Respondent no.8, take notice in the above appeal filed against you by the appellant and said appeal stands posted to 24-03-2025 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows

**// By Order //**

**T.V.N.Vasudeva Rao**
Advocate for appellant

## గ్రామ పంచాయితీ కార్యాలయం - గంగినేనిపాలెం
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

తేది. 21.03.2025.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, గంగినేనిపాలెం గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 24-03-2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- పిల్లి రామారావు**
సర్పంచ్
గ్రామ పంచాయతీ, గంగినేనిపాలెం
జి.కొండూరు మండలం.

**సం/- దగ్గుమిల్లి రామకృష్ణ**
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, గంగినేనిపాలెం
జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - చెవుటూరు
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

తేది. 21.03.2025.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 25-03-2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 02 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- పిన్నిబోయిన శ్రీదేవి**
సర్పంచ్
గ్రామ పంచాయతీ, చెవుటూరు
జి.కొండూరు మండలం.

**సం/- దగ్గుమిల్లి రామకృష్ణ**
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, చెవుటూరు
జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కుంటముక్కల
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

తేది. 21.03.2025.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 26-03-2025 మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు -02 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 2x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 02 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- వంగూరి కుమారి**
సర్పంచ్
గ్రామ పంచాయతీ, కుంటముక్కల
జి.కొండూరు మండలం.

**సం/- దగ్గుమిల్లి రామకృష్ణ**
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, కుంటముక్కల
జి.కొండూరు మండలం.

**వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో భాగస్వాములు కండి..**

- దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

- 2లో

## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, కొత్తగుళ్ల దగ్గర, పూజారివారి వీధి, డోరు నెం.11-47-45 కాపురస్తుడు వనమా లక్ష్మీ నరసింహారావు గారి కుమారుడు వనమా హరి వెంకటేశ్వరరావు అను నేను ది.16-03-2025వ తేదీన వన్‌టౌన్ శివాలయం వీధిలో గల శివాలయంనకు స్కూటర్‌పై వెళ్ళి బయటకు వచ్చేసరికి నా బండికి తగిలించి ఉన్న సంచిలో పాస్‌పోర్టు పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం.8374945555

# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో భాగస్వాములు కండి..

● గుక్కెడు చల్లటి నీరు అందించి దాహార్తిని తీర్చండి.. ● శిరీష్మ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం ● దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం.. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** వేసవిలో గుక్కెడు చల్లటి త్రాగు నీరుని అందించే పుణ్య కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాముల్కె ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని శిరీష్మ ట్రస్ట్ సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చల్లటి నీరు, మజ్జిగ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రాఘవయ్య పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు ఆర్వో ప్లాంట్ మరియు వైద్య శిబిరాలను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నయాని వాతావారణ శాఖ అధికారులు సూచిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు దాహార్తిని తీర్చడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. రాజధానికి కేంద్ర బిందువైన విజయవాడ నగరానికి నిత్యం అనేక ప్రాంతాల నుండి వేలాదిమంది ప్రజలు విచ్చేస్తారన్నారు. వేసవి ప్రజలకు గుక్కెడు చల్లటి త్రాగునీరు అందించడం మంచి పుణ్య కార్యక్రమం అవుతుందన్నారు. త్రాగునీరు అందించేందుకు పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ వారి ఇల్లు లేదా వ్యాపార సంస్థ వద్ద మట్టి కుండలను, కూలింగ్ టిన్నులను ఏర్పాటు చేసుకుని దాహంతో ఉన్న వారికి చల్లటి నీరు మజ్జిగలను పంపిణీ చేయాలని ఇది ఎంతో పుణ్య కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. వేసవి వేడిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసా గ్రామలలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, రక్షిత నీటి సరఫరా పథకాలు, పంపింగ్ పథకాలు, చేతిపంపులు ఉన్నాయని వీటికి అవసరమైన మరమత్తులు చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్ల తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్న జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఏపిఎన్జివో అసోసియేషన్ పక్షాన చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి ప్రాంతంలో రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేసి చల్లటి త్రాగునీటి మజ్జిగను పంపిణీ చేయడం ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. శిరీష్మ ట్రస్ట్ నిర్వాహకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలనే లక్ష్యంతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు చల్లటి త్రాగునీటిని అందజేస్తున్నామన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన మందులను సరఫరా చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. రామ శేషయ్య, సామాజిక విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సామంతపూడి చైతన్య, ఎన్.నారాయణ, ఏపిఎన్జివో నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి, పి. రమేష్, సివిఆర్ ప్రసాద్, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడికి 35 వేల రూపాయల విలువ చేసే వెండి పళ్ళెము, గ్లాసు అందజేత



**హనుమాన్ జంక్షన్,మార్చి 20 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో నీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన సహస్ర పుష్పార్చన అష్టోత్తర శతనామావళి పూజలను అర్చకులు శ్రీనివాసరావు రాజేశ్వరశర్మ నిర్వహించడం జరిగింది. లంక యామని రవితేజ దంపతులు పూజలకు నిర్వహించే 35 వేల రూపాయల విలువ చేసే వెండి పళ్ళెము, గ్లాసు ఆలయానికి అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు కోడే బోయినబాబి రావిఈశ్వర్ తెలియజేశారు. 21వ తారీకు శుక్రవారం ఆలయ వార్షికోత్సవం రోజు విశేష పూజ భజనలు ఉదయం 11 గంటల నుండి బాబా వారి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. పూజలలో లంక బేబీ, సరోజినీ, పద్మశ్రీ, శ్రీలక్ష్మి, సాయి కృష్ణ, రత్నకుమారి, సరిత, అరుణ, నాగమణి తదితరు భక్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం



**తాడేపల్లి,మార్చి 20 (వార్తాప్రభ) :** న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కాలేజ్ కు చెందిన ఉన్నత స్థాయి బృందం గురువారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థను సందర్శించింది. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి. సిసోడియాతో బృందం సమావేశమైంది. సిసోడియా మాట్లాడుతూ, తాను గతంలో ఇదే ప్రతిష్టాత్మక కోర్సులో భాగస్వామి అయ్యానని, తన అనుభవాలను బృందంతో పంచుకున్నారు. అనంతరం బృందం విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోనంకి కుర్మానాథ్‌ను కూడా కలిసింది. సిసోడియా మాట్లాడుతూ మార్చి 17 నుంచి 21 వరకు ఆర్థిక భద్రతపై అధ్యయన భాగంగా ఈ బృందం ఆంధ్రప్రదేశ్‌ను సందర్శిస్తోందన్నారు. ఇందులో బ్రిగేడియర్ స్థాయి భారత సైనిక అధికారులతో పాటు, ఉన్నత స్థాయి సివిల్ సేవల అధికారులు (జాయింట్ సెక్రటరీలు/డైరెక్టర్లు), 32 స్నేహపూర్వక విదేశాలకు చెందిన సైనిక అధికారులు పాల్గొన్నారన్నారు. "నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్" కోర్సు లో భాగంగా బృంద సభ్యులు వివిధ రాష్ట్రాలను సందర్శించి, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు, ఐటీ, పర్యాటకం, పరిశ్రమలు, గ్రామీణ, పట్టణ అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని పరిశీలించారు. ఈ కోర్సులో భాగంగానే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్‌ను అధ్యయన ప్రాంతంగా ఎంపిక చేశారు. ఈ బృందం గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల అధిపతులతో సమావేశం కావాలని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఎయిర్ మార్షల్ అభ్యర్థించినట్టు సిసోడియా తెలిపారు.

## పందులు పెంపకంలో కార్పొరేట్ లు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పలు చోట్ల వేలాది పందులు ఏ విధమైన కుటీరాలు లేకుండా విచ్చలవిడిగా పెంచుతున్నట్లు సర్వత్రా వినిపిస్తుంది. కొందరు కార్పొరేట్లు లాభసాటి వ్యాపారం పందులు పెంపకంగా గుర్తించడం జరిగిందని పందుల ఫారాలు నిర్మించకుండా అలనా పాలనా చూడకుండా వదిలేసిన గృహాల మధ్య ఉండే మురుగు కాలువల వద్ద పడవేసిన వేస్ట్ ఆహారం తిని పెద్దగా అవుతున్నట్లు తరువాత కాలంలో సంతాన ఉత్పత్తి జరుగుతున్నట్లు తద్వారా వృద్ధిరేటు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా సుదీర్ఘకాలంగా చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్లు అధికారులకు వస్తున్నాయి. గ్రామాలకు దూరంగా పందుల నివాసాలు ఏర్పరచుకునే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 30న అమలాపురంలో మలబార్ షోరూం ప్రారంభం...

MALABAR GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

**కాకినాడ/అమలాపురం,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రముఖ బంగారు, వజ్రాభరణాలు విక్రయ సంస్థ త్వరలో తమ వ్యాపార విస్తరణలో భాగంగా 12నూతన షోరూములను ప్రారంభించబోతోంది. అందులో భాగంగా డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో నూతన షోరూమ్ ఈనెల 30న ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా స్థానం సంపాదించి, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, భారతదేశంలో తమ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ఈ నెలలో 12 కొత్త షోరూమ్ లను ప్రారంభించబోతుంది. ఈ తాజా విస్తరణతో మొత్తం మలబార్ షోరూమ్ల సంఖ్య 13 దేశాలలో 391 షోరూమ్లకు పెరుగుతుంది మరియు భారతదేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో మలబార్ తమ ఉనికిని చాటుకుంటుంది. ముంబైలోని పన్వేల్, పూణేలోని సింహగడ్ రోడ్, ఒడిశాలోని బ్రహ్మపూర్ మరియు సౌభాగ్య నగర్, జార?ండ్ లోని ధన్బాద్, కర్ణాటకలోని హాస్పెట్, నాగర్భవి మరియు చిత్రదుర్గ, ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల, అమలాపురం, మచిలీపట్నం, ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాశి ప్రాంతాల్లో ఈ కొత్త షోరూములు ప్రారంభించబడుతున్నాయి. మలబార్ గ్రూప్ కొత్త విస్తరణలో భాగంగా రూ.600 కోట్లు పెట్టుబడిపెట్టగా, ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ హోదాల్లో 406 మంది ఉద్యోగులను నియమించుకుంది.2025 సంవత్సరంలో కొత్తగా 60 మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. 2025 ఏప్రిల్ నెలలో, మిడిల్ ఈస్ట్, యూకే మరియు కెనడా దేశాలలో మలబార్ గ్రూప్ 5 కొత్త షోరూమ్ లను ప్రారంభించబోతుంది.ప్రముఖ నటుడు మరియు మలబార్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది.మలబార్ గోల్డ్ & డైమండ్స్ విస్తరణ గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ ఉనికిని విస్తరించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు నాణ్యతతో కూడిన మరియు పారదర్శక వ్యాపార పద్ధతులను అందించడం వంటి విస్తృత దృక్పథంతో విస్తరణ ప్రణాళిక ఉంటుందన్నారు.

## డెమోక్రటిక్ పి ఆర్ టి యు హర్షం



**విజయవాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు-2025 కు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డి.పి.ఆర్.టి.యు ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు మర్రి.ప్రభాకర్ తెలిపారు. మూడు దశాబ్దాలుగా, ఉపాధ్యాయులు కోరుతున్న, ఉపాధ్యాయ బదిలీలకు, శాశ్వతమైన చట్టం రూపొందించాలనే డిమాండ్ కార్యరూపం దాల్చటంలో, ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు కి, ఉపముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖమంత్రి నారా. లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు

## ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కాఫీ అరకు కాఫీ: రాజ్యసభ సభ్యులు సానా సతీష్




**కాకినాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కాఫీ అరకు కాఫీ అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ అన్నా రు. అసెంబ్లీ ఆవరణలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీ బ్రాండ్ అరకు కాఫీ ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆస్వాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు కాఫీ అనేది ఆర్గానిక్‌గా పెరిగే,అద్భుతమైన రుచిని కలిగిన కాఫీ అని ఈ కాఫీ ప్రత్యేకత సున్నితమైన సువాసన, మృదువైన రుచి కలిగి ఉండి,సహజమైన పద్ధతిలలో ఉత్పత్తి జరుగుతుంది అన్నా రు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఈ అరకు కాఫీ,ఆంధ్రులకు భారతీయులకు గర్వకారణంగా నిలుస్తోందని అన్నారు.అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సభాపతి, ఉప సభాపతులకు, ధన్యవాదములు తెలియజేసారు.

## దొంగతనాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యం

● ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి.

● దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు, వాచ్ మెన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి - కోడూరు ఎస్సై కే చాణిక్య



**కోడూరు, మార్చి 20 (వార్తాప్రభ) :** దొంగతనాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యమని, అపరచిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీస్ వారికి తెలియ పరచాలని కోడూరు ఎస్సై కే చాణిక్య తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నతాధికారుల ఆదేశానుసారంగా పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేసవి సెలవులు రానున్న నేపథ్యంలో కోడూరు మండల ప్రజలు తీర్థయాత్రలకు, శుభకార్యములకు ,ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ వారికి సమాచారం అందివ్వాలని సూచించారు. ఇంటికి తాళం వేసి వెళ్లే ముందుగానే పోలీస్ వారికి సమాచారం తెలియజేయడం వల్ల రాత్రి సమయంలో ఆ ప్రాంతంలో ప్రత్యేక పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విలువైన ఆభరణాలు, నగదు ముందుగానే బ్యాంక్ లాకర్లో జాగ్రత్తపరచుకోవాలని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుంది


● అసెంబ్లీలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు.మాదిగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణ మాదిగకు అసెంబ్లీ వేదికగా ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు.దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై ఏపీ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడారు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని తంగిరాల సౌమ్య గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ సమస్య ఎప్పటి నుంచో ఉందని,గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే తాము కేంద్రానికి ఈ మేరకు ప్రతిపాదన చేసి పంపామని సౌమ్య గుర్తుచేశారు.గతంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం దీనికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే గత ఎన్నికల్లోనూ జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తాము నిర్ణయం తీసుకుని వెళ్లామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ద్వారా ఏయే కులాలకు ఎంత మేర రిజర్వేషన్లు వస్తాయో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో వివరించారు. అనంతరం అసెంబ్లీ ఏకసభ్య కమిషన్ రిపోర్టును ఆమోదిస్తూ తీర్మానం చేసింది.

## టీవీఎస్ మోపెడ్ ను ఢీ కొట్టిన లారీ

● ప్రమాదంలో మహిళ మృతి.ఆమె భర్త కు గాయాలు





కోటేశ్వరమ్మ ఫైల్ ఫోటో

**మైలవరం,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎదురుగా వస్తున్న టీవీఎస్ మో పెడ్ ను లారీ ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా, మరొక వ్యక్తి గాయలపాలైన ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం గణపవరం గ్రామ సమీపంలో మైలవరం ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రహదారిపై గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామానికి చెందిన వాకా వెంకటేశ్వరరావు అతని భార్య వాకా కోటేశ్వరమ్మ (50) లు టీవీఎస్ మోపెడ్ పై ఆగిరిపల్లి వైపు నుంచి గణపవరం వైపు వస్తుండగా అదే సమయంలో మైలవరం నుంచి ఆగిరిపల్లి వెళ్తున్న లారీ మోపెడ్ ను ఢీ కొట్టింది.దీంతో కోటేశ్వరమ్మ తీవ్ర రక్త గాయాలతో మృతి చెందగా, ఆమె భర్త వెంకటేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. వెంకటేశ్వ రరావు కోటేశ్వరమ్మ దంపతులకు కుమారుడు,కుమార్తె మనవాళ్ళు మనవళ్ళు ఉన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈవీఎంల భద్రతకై పటిష్టమైన చర్యలు

● జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి సాయిబాబా (తెదేపా), ఎస్ అప్పారావు (బీఎస్పీ), బి జయప్రకాష్ (కాంగ్రెస్), కె కృష్ణమోహన్(ఆప్), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్ రమేష్ బాబు(బాజపా), టి ఈశ్వరరావు( సీపీఎం), ఎ సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భారీ విరాళం




**కాకినాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** గ్రామీణాభివృద్ధి పథకం,ఆరోగ్య ప్రమాణాలు పెంచడంలో భాగముగా సామాజిక భాధ్యత క్రింద జిల్లా కలక్టరు షాన్ మోహన్ సగిలికి రూ.36.85 లక్షల చెక్కును యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ దుగ్గల్ అందజేయడం జరిగింది. సుమారు రూ.20.00 లక్షలు సూర్యారావు పేటలోని త్రాగునీటి ఫిల్టర్ మిడియని మార్చుటకు వెచ్చించడానికి రూ.16.85 లక్షలు ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో న్యూరాలజీ విభాగంలో షెడ్ ను నిర్మించేందుకు ఈ నిధులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కలక్టరుతో పాటు జాయింట్ కలక్టరు రాహుల్ మీనా,ముఖ్య ప్రణాళికాధికారి త్రినాథ్, యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ జనరల్ మేనేజర్ వసంతరావు,కన్సల్టెంట్ డాక్టర్ నాగేంద్రకుమార్ పాల్గొనడం జరిగినది.

## పిఠాపురం నియోజకవర్గ పలు శాఖల.. అధికారులతో సమీక్ష...

● పాడా పిడి ఏ చైత్ర వర్షిణి.



**పిఠాపురం,మార్చి 20 (వార్తాప్రభ) :** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి గురువారం పిఠాపురం నియోజకవర్గంలో మూడు మండలాల అన్ పరిధిలోఉన్న అగ్రికల్చర్, ఇరిగేషన్,హార్టికల్చర్, ఫిషరీస్,వెటర్నరీ,సెరికల్చర్ డిపార్ట్మెంట్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ చైత్ర వర్షిణి.. పలు శాఖల సంబంధిత అధికారులను నియోజకవర్గం లో వారి డిపార్టుమెంట్ పరిధిలో జరుగుతున్న పనుల కోసం కావాల్సిన అవసరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే స్కీమ్స్ అన్ని ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని , ఏమన్నా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పాడా దృష్టికి తీసుకురావాలి అని ఆదేశించారు ., అలాగే ఆమె గొల్లప్రోలు మండలం లో సుద్దగెడ్డ కాలువ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు,అనంతరం చేబ్రోలు గ్రామంలో పట్టుగుళ్ళు షెడ్ ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలాగే పట్టు పరిశ్రమ మార్కెట్ కి వెళ్లి అధికారులతో మాట్లాడారు అక్కడ పెండింగ్ లో ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వశంతమాధవి మరియు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 24 ఛలో పార్లమెంట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు



**నందిగామ,మార్చి 20 (వార్తాప్రభ) :** మార్చి 24 ఛలో పార్లమెంట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నందిగామ నాయకులు కటారపు గోపాల్ పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పట్టణం లో పలు ఆటో స్టాండ్ ల వద్ద ఆటో కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ఆటో కార్మికులు నిరస తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు రవాణా రంగం రక్షించుకోవటానికి కార్మికుల సమస్యల పరిష్కారానికై మార్చి 24న చలో పార్లమెంటు ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం జయప్రదం చేయాలని కోరారు. రవాణా రంగ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాఘవపురం గొళ్ళమూడి ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు బాబు, పుల్లయ్య,నాగరాజు, జానీ,కిషోర్, రవి,గోపి,వెలిసే రావు,బుల్లబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాలపై మున్సిపల్ నజర్!!

**దుకాణాల వద్ద జంతువధ చేస్తే కఠిన చర్యలు**
**పరిశుభ్రమైన వాతావరణంలో మాంసం విక్రయించాలి**
**వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తే జరిమానా**
**జిల్లా అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**మాంసం దుకాణాలపై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నజర్ పెట్టింది. ఈ మేరకు గురువారం కార్పోరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మాంసం దుకాణాలలో తనిఖీ నిర్వహించారు శానిటేషన్ అధికారులు. దుకాణాల వద్దనే జంతువధ చేస్తున్న మూడు దుకాణాలకు ఒక్కొక్కరికి ?1000 చొప్పున జరిమానా విధించారు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్. నగరపాలక సంస్థ పూర్తి అదనపు బాధ్యతల కమిషనర్ జే అరుణశ్రీ ఆదేశాల మేరకు మాంసం విక్రయదారులకు పలు సూచనలు చేశారు. దుకాణాల వద్ద జంతువధ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రమైన వాతావరణంలో మాంసం విక్రయించాలని తెలిపారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# పి.ఎం.పిల రూములకు అద్దెలు కడుతున్న మెడికల్ మాఫియా

● ప్రజల ప్రాణ భయాన్ని క్యాష్ చేసుకుంటున్న మెడికల్ మాఫియా ● డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు ● క్వాలిఫైడ్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ తప్పనిసరి సర్టిఫికెట్లు అద్దెకు తెచ్చి దోపిడి వ్యాపారం ఫార్మసీ చట్టాలకు తూట్లు.. ● డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోరా,,,?






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాతనగర్,,మండల కేంద్రంలోమెడికల్ మాఫియా రోజురోజుకు పెరిగిపోతుంది. మెడికల్ షాపుల రూటే. సపరేటుగా మారింది. ఎక్కడ చూసినా పుట్టగొడుగుల వీధికొకటి మెడికల్ షాపులు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ప్రజల ప్రాణభయాన్ని అసరాగా చేసుకుని మెడికల్ షాపుల నిర్వాహకులు జేబులు నింపుకుంటున్నారు. రూల్ ప్రకారం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించకూడదు. కానీ ఇక్కడ ఇందుకు విరుద్ధంగా ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు జరుగుతున్నాయి. కొందరు సర్టిఫికెట్లను అద్దెకు తెచ్చుకొని మరి షాపులను నిర్వహిస్తున్నారు. అంతేకాదు పి, ఎం, పి డాక్టర్లు వ్రాసిన చిట్టిల కు సైతం నిద్ర మాత్రలు ఇస్తున్నటువంటి వైనం, కొంతమంది మెడికల్ షాప్ ను అడ్డుపెట్టుకొని గుట్కా వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు కానీ డ్రగ్స్ అధికారులు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు విచ్చలవిడిగా మెడికల్ షాపులో గుట్కా వ్యాపారం సాగిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు మాత్రం ఫార్మసిస్ట్ అక్కడ కనిపిస్తాడు. మిగతా రోజుల్లో ఫార్మసిస్ట్ జాడే కానరాదు. ఈ విధంగా మెడికల్ షాపుల నిర్వాహకులు ఫార్మసీ చట్టాలకుతూట్లు పొడుస్తున్నారు. ఫార్మసీ యాక్ట్ (సెక్షన్- 42) ప్రకారం ఫార్మసిస్ట్ మాత్రమే మందులను విక్రయించాలి. కానీ సుజాతనగర్ లో ఇందుకు భిన్నంగా జరుగుతోంది. యాంటీబయాటిక్స్ అమ్మాల్సి వస్తే మాత్రం క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ తప్పనిసరి. ఇలా చేయకుండా ఇష్టం వచ్చినట్లు మెడిసిన్ అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి కాంప్లికేటెడ్ మెడిసిన్, షెడ్యూల్-హెచ్ డ్రగ్స్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడదననే నిబంధనలు ఉన్నాయి. కానీ ఎంతవరకు మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తున్నారు. షెడ్యూల్ - హెచ్ డ్రాక్స్ వలన లివర్ కిడ్నీలు పాడైపోతాయని పలువురు చెబుతున్నారు. ఇకనైనా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు ప్రజలు కోరుతున్నారు

## ఎన్టీఆర్ జిల్లా డిసిహెచ్ఎస్ కి పదోన్నతి ...



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిగా పనిచేసిన డాక్టర్ బి సి కె నాయక్ గపదోన్నతి మీద రాష్ట్ర విజిలెన్స్ అధికారి గా డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయం తాడేపల్లి కి బదిలీ అయ్యారు. ఆయన స్థానం లో ఎన్టీఆర్ జిల్లా నూతన డి సి హెచ్ ఎస్ గా నందిగామ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వి ఎస్ సత్యనారాయణ ని నియమించారు.ఈ సందర్భముగా ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని హాస్పిటల్స్ సూపరింటెండెంట్స్, వైద్యులు , నర్సులు , పారామెడికల్, శానిటరీ, మరియూ సెక్యూరిటీ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికి అభినంచారు.

# డా. వంశీస్ యునివర్సల్ డెంటల్ హాస్పిటల్ నందు "డౌన్ సింద్రోమ్" పిల్లలకు ఉచిత డెంటల్ చెకప్






**కాప్రా, మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** నేరెడిమేట్ నందు కల డా. వంశీస్ యునివర్సల్ డెంటల్ హాస్పిటల్ మరియు అనురాగ్ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల సంయుక్తంగా ఉచిత డెంటల్ చెకప్ ను డా. వంశీస్ యునివర్సల్ డెంటల్ హాస్పిటల్ నందు గురువారం డా. వంశీ ఉ.10.30 గం. లకి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో భాగంగా డౌన్ సింద్రోమ్ కల పిల్లలకి దంత పరీక్షలు చేసి, తగిన చికిత్సలు మరియు సలహాలు అందించారు.ఈ సందర్భముగా డాక్టర్ వంశీ, వివరిస్తూ డౌన్ సింద్రోమ్ ఉన్న పిల్లలు వివిధ కారణాల వల్ల అనేక దంత సమస్యలకు గురవుతారాని, వాటిలో: దంతాలు సాధారణం కంటే ఆలస్యంగా వచ్చి న దానివలన ఇతర సమస్యలు వస్తాయి. చిగుళ్ల వ్యాధి: ఈ పిల్లలు బలహీనమైన రోగనిరోధక వ్యవస్థవలన మరియు నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల చిగుళ్ల వ్యాధికి గురవుతారు. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం, మరియు దంతాలను శుభ్రం చేసుకోవడంలో ఇబ్బంది కారణంగా దంతక్షయం మామూలుగా వుండును. దంతాలు మరియు దవడలు తప్పుగా అమర్చబడటం వలన తినడం, మాట్లాడటం మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయి. నాలుకను నొక్కి ఉంచడంవలన వీరియందు, ఆర్థోడాంటిక్ సమస్యలు కలిగి ఉందురు.ఈ పిల్లలకు నమలడం, మింగడం మరియు మాట్లాడటం వంటి నోటి కదలిక లు ఇబ్బంది కరంగా ఉంటాయి.ఈ సలహాలవలన పై సమస్యలను అధిగమించవచ్చునని చెప్పారు. క్రమం తప్పకుండా దంత పరీక్షలు మరియు శుభ్రపరచడం వల్ల దంత సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చు. పిల్లలు క్రమం తప్పకుండా పళ్ళు తోముకునేలా మరియు ఫ్లోరైడ్ కలిగిన టూత్ పేస్ట్ ఉపయోగించవలయును. ఈ పిల్లల కోసం రూపొందించిన ప్రత్యేకమైన టూత్ బ్రష్ మరియు ఓరల్ కేర్ ట్పాల్స్ ను వాడవలయును. పంటి నొప్పి, చిగుళ్ళు వాచడం వంటి సంకేతాల యందు జాగ్రత్తగా వుండవలయునని తెలిపారు. వీరికి దంత సంరక్షణలో సలహాలు అందించడానికి మా డాక్టర్స్ సహాయమును అందిస్తారని తెలిపారు. ఈ సందర్భముగా డౌన్ సింద్రోమ్ పిల్లలకి దంత సంరక్షణ కొరకు పిల్లలకు టూత్ పేస్ట్, ప్రత్యేక టూత్ బ్రష్, సోప్ మరియు మౌత్ వాష్ కలిగిన కిట్స్ ను డా. వంశీ అందచేశారు. ఈ కార్యక్రమములో అనురాగ్ ఫౌండర్ డా. రామ్, శ్రీమతి మంజుల, కుమారస్వామి మరియు మను మనోజ్ లు పాల్గొన్నారు.మరియు డాక్టర్.శివ, డా.అనూష, డాక్టర్ .ప్రతిభ, మరియు డా. వంశీస్ యునివర్సల్ డెంటల్ హాస్పిటల్ సిబ్బంది వైద్య సేవలు అందించారు.

# ఎండాకాలం తస్మాత్ జాగ్రత్త..!!

● పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి ● వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలి ● సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**వేసవిలో ఆరోగ్యం జాగ్రత్త అని సింగరేణి కార్మికులకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ పలు సూచనలను చేశారు. ఈ మేరకు గురువారం జీడికే 2వ గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలను క్లుప్తంగా వివరించారు డాక్టర్ పద్మ. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది అని అన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి అని తెలిపారు. అలాగే పల్చటి కాటన్ వస్త్రాలు, ముఖ్యంగా లైట్‌కలర్స్ ధరించడం మేలు. చేతులను కప్పివేసే షర్టులను ధరించండి. తలకు టోపి పెట్టుకోవడం లేదా గొడుగు వాడడం వల్ల సూర్యకిరణాల నుంచి రక్షణ లభిస్తుంది అని తెలిపారు. ఎండలో భయటకి వెళ్ళినపుడు చల్లటి ప్రదేశాలలో ఉండటానికి ప్రయత్నించండి అని వేసవికాలంలో ఆల్కహాల్, సిగరెట్, కెఫీన్ వంటి వాటికి దూరంగా ఉండండి అని హెచ్చరించారు. డోకులు, వాంతులు, అలసట, తలనొప్పి వంటివి రాకుండా చూసుకోవాలి అని వెంటనే డాక్టరును సంప్రదించాలని సూచించారు.

# ప్రజా సేవనే పరమావధి!!

● అందుబాటులో ఉంటాం, సమస్యలు పరిష్కరిస్తాం ● డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం ● ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు ● 11వ డివిజన్ మాజీ కార్పోరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్







**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా సేవనే పరమావధి అని రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ మాజీ కార్పోరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలో శ్రీకాంత్ డెంటల్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పోరేటర్ మాట్లాడుతూ...... గత 20 సంవత్సరాల కాలంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నాం అని తెలిపారు. డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం అని తెలిపారు. ఒకటొకటిగా సమస్యలను పరిష్కరిస్తూ ఆదర్శ డివిజనుగా తీర్చిదిద్దామని అన్నారు. దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను సైతం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది మోహన్, ప్రశాంత్, రచన , అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్ కాలనీ కు ఆర్టిసి బస్సు సర్వీస్

**జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ**




**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ కి నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీస్ లను జెండా ఊపి ప్రారంభించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సంద్భంగా పీఏసి ఛైర్న్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ చాలా కాలంగా గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు కోరుతున్న విధంగా ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది అని ఎన్నో ఏండ్ల కోరిక నేటి తో తిరినది అని,గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు ,పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.గోకుల్ ప్లాట్స్ కాలనీ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు సర్వీస్ మరియు మెహిదీపట్నం వరకు మరొక బసు సర్వీస్ నడుచునని మొత్తము రెండు బస్సు సర్వీసులు నడుచునని పీఏసి చైర్మన్ గాంధీ తెలిపారు.ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ అగకూడదని, పేద,మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు,చిరు వ్యాపారస్థులు నిత్యం ప్రయాణం చేస్తారు అని, ఈ బసు సర్వీస్ లతో వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం,సుఖవంతం అని ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరవేయుటలో ముఖ్యభూమిక పోషిస్తుంది అని ,ఆర్టీసీ ప్రయాణము సురక్షితం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళలు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు!!

● నిత్యం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటాం ● డివిజన్ అభివృద్ధికై ఎమ్మెల్యే సహకారం అభినందనీయం ● 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బొడిగె భరత్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**డివిజన్ అభివృద్ధికై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం అభినందనీయం అని 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బొడిగె భరత్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని నాలుగవ డివిజనులో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు విద్యుత్ అధికారులు. విద్యుత్ స్తంభాల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించినందుకు భరత్ గౌడ్ డివిజన్ ప్రజల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నిత్యం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి విశిష్ట కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

## పేద ప్రజల అభివృద్ధికి తపన పడే వ్యక్తి ఈటెల రాజేందర్.

***ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుక.- భారీగా అభిమానులతో తరలి వచ్చిన బిజెపి ఇన్చార్జ్ ఎం రవికుమార్ యాదవ్***



**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):**ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా,పెద్ద ఎత్తున నియోజకవర్గ కార్యకర్తలతో హాయ్ నివాసం షామీర్ పేట్ బయలుదేరి వెళ్లి ఆయనకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈటల రాజేందర్ మనందరికీ ఒక స్ఫూర్తిదాయకమైన నాయకుడన్నారు. ఆయన తన జీవితాన్ని ప్రజల సేవకు అంకితం చేశారనీ, వారి నాయకత్వంలో మన సమాజం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసిందన్నారు. రాజేందర్ పేద ప్రజల కోసం అహర్నిశలు తపనపడే వ్యక్తి అని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఆయన పోషించిన పాత్ర ఎంతగానో చెప్పుకోదన్నారు. ఆయన నాయకత్వం మనందరికీ ఒక మార్గదర్శకం.ఆయన నిస్వార్థ సేవ,అంకితభావం మనందరికీ ఆదర్శమని, మనందరికీ ఒక ఆశాకిరణమన్నారు. ఈ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు మంచి ఆరోగ్యం,దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటు,వారి నాయకత్వం మనందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలో అనేక బాధ్యతలు స్వీకరించి అంచలంచలుగా ఎదగాలని కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసంత్ యాదవ్,వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి,యాదవ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్,గణేష్ ముదిరాజ్,రాయల్, సత్యనారాయణ,శివరాజ్, విజేందర్,పట్టాభి రామ్,ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి,రాజు,మొదలగు వారు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన..బీజేవైఎం సీనియర్ నాయకులు శేషంక్ సింగ్

**జవహర్ నగర్, మార్చి,20:(వార్తా ప్రభ )**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా జవహర్ నగర్ బిజే వైఎం సీనియర్ నాయకులు శేషంక్ సింగ్ ఆధ్వర్యంలో షామీర్పేట్లోగల ఈటెల రాజేందర్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి యువ నాయకులు సత్తా భాను ప్రకాష్, తులసి రామ్, భాను కృష్ణ, శివకుమార్, జితేందర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## బాబు మార్కు సలహాదారులు.. చాలా డిఫరెంట్ ..!


ఏపీలోని కూటమి ప్రభుత్వం కూడా సలహాదారులకు పెద్దపీట వేస్తోంది. ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం తాజాగా నలుగురిని నియమించడంతో మొత్తం సలహాదారుల సంఖ్య 70కి చేరింది. వాస్తవానికి వైసీపీ హయాంలోనూ పెద్ద సంఖ్యలో సలహాదారులను నియమించారు. అయితే.. అప్పట్లో ఈ నియామ కాలు భారీ వివాదాలకు విమర్శలకు కూడా దారితీశాయి. దీనికి కారణం.. అవి రాజకీయంగా.. కుల ప్రాతిపదికన చేపట్టినవేని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఇక, ఇప్పుడు తాజాగా చేసిన నలుగురి నియామకాలతో కూటమి ప్రభుత్వం 70 మందిని సలహాదారులుగా నియమించింది. వీరిలో మాజీ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు కూడా ఉన్నారు. అయితే.. ఈ రేంజ్‌లో సలహాదారు లను నియమిస్తారని ఎవరూ ఊహించలేదు. కానీ, సలహాదారుల సంఖ్య 70కి చేరడం గమనార్హం. తాజాగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన నలుగురు ప్రముఖులను ప్రభుత్వం గౌరవ సలహాదారులుగా నియమించిం ది. వీరిలో అత్యంత ప్రముఖులు ఉండడం గమనార్హం. అంతరిక్ష సాంకేతిక రంగ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ శ్రీధర ఫణిక్కర్ సోమనాథ్, ఏరోస్పేస్, రక్షణ రంగ తయారీ సలహాదారుగా డాక్టర్ సతీష్‌రెడ్డిని నియమించింది. అదేవిధంగా చేనేత, హస్తకళల అభి వృద్ధికి సంబంధించి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, భారత్ బయోటెక్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్లాను, ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ ఫోరెన్సిక్ శాస్త్రవేత్త కేపీసీ గాంధీని నియమించింది. వీరందరికీ కేబినెట్ హోదాను కల్పించిన ప్రభుత్వం గౌరవ సలహాదారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. వైసీపీ హయాంలో చేపట్టిన సలహాదారుల నియామకానికి.. ప్రస్తుతం చంద్రబాబు హయాంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన సలహాదారుల నియామకానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వైసీపీ ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా సలహాదారులను వినియోగించుకుందన్న విమర్శలు వుంటే.. ఇప్పుడు చంద్రబాబు ఆచితూచి అడుగులు వేశారు. ఎక్కడా విమర్శలు రాకుండా పలు రంగాల్లో నిష్ణాతులను నియమించారు. ఇలా.. బాబు మార్క్ సలహాదారుల నియామకంతో విమర్శలకు తావు లేకుండా పోయింది

## హుస్సేన్ రావుకు ఘనంగా నివాళు లర్పించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 20 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండల మాజీ జడ్పీటిసి సభ్యులు, పామూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మోరు బోయిన హుస్సేన్ రావు యాదవ్ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోను ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరి పార్థసారధి, మాజీ మండల అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు, సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, బోడవాడ సర్పంచ్ దాసరి చిన్నమాల కొండయ్య, మాజీ ఎంపీటీసీ చప్పిడి రామయ్య, గవదగట్ల హరి, బొడ్డు కొండయ్య, ఉప్పలపాటి హరిబాబు, కామిరెడ్డి తిరుపతిరెడ్డి, మహంకాళి వెంగయ్య బ్రదర్స్, మార్నేని ఆదినారాయణ, బండ్ల నారాయణ, వారి సోదరులు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపరు వైస్ చైర్మన్ నరసింహ యాదవ్, మోహన్ రావు యాదవ్, చిన్న ఉసేన్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్, మల్లే రాహుల్ యాదవ్, యర సింగ్ రాయుడు, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, ఓబుల్ రాజు యాదవ్ ,పలువురు ఉపాధ్యాయులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అమ్మ చెప్పిన సూక్తులు



శ్రేష్టమైన యోచనలు
మిక్కిలి లాభకరములు
అందించు ఆశీస్సులు
బంధించు విఘ్నములు
పనికిమాలిన చేతలు
చూడ మురికి పేలికలు
ఆదిలోన వదిలితే!
జీవితాల్లో ప్రగతే!
మకిలమైన హృదయాలు
దయ్యాలకు నిలయాలు
పవిత్రమైతే గనుక
దేవునికి ఆలయాలు
వక్ర జనులతో పొత్తులు
అత్యంత ప్రమాదకరము
విలువలు లేని మనుషులు
సత్యానికి బహు దూరము

**–గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# షిరిడి సాయిబాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి

**నిర్మాణం లో ఉన్న సాయిబాబా గుడి వద్ద అక్కల గాంధీ**





**ఇబ్రహీంపట్నం మార్చి 20(వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బి కాలనీ వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ సాయిబాబా గుడి వద్ద గురువారం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామమోహన్ రావు (గాంధీ) పాల్గొన్నారు. స్వయంగా భక్తులకు అన్నదానం చేశారు. భక్తులతో కలిసి సాయిబాబా ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గుడి నిర్మాణం త్వరలో పూర్తవుతుందని, సాయిబాబాకు అత్యంత ప్రత్యేకమైన గురువారం నాడు అన్నదానం చేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. అత్యంత శోభాయమానంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా త్వరలో గుడి నిర్మాణం పూర్తవుతుందని, భక్తులకు సాయిబాబా దర్శనం ఇచ్చేందుకు పూర్తి ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఆ షిరిడి సాయినాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# శాఖాధిపతులతో కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష సమావేశం



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మార్చ్ 25, 2025 న జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో బుధవారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సెక్రటరీ వసంతలక్ష్మి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ లత, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్య విద్యార్థులు సేవ దృక్పథంతో పని చేయాలి

**● ఇబ్రహీంపట్న సీఐ చంద్రశేఖర్ ● ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దంత వైద్య విద్యార్థుల అవగాహన ర్యాలీ**




**ఇబ్రహీంపట్నం, మార్చి 20(వార్తా ప్రభ ప్రతినిధి):–**దంత వైద్య విద్యార్థులు సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవంగా సందర్భంగా అంతర్జాతీయ దంత వైద్య సమాఖ్య పిలుపుతో నిమ్రా దంతవైద్య కళాశాల ఆధ్వర్యంలో నోటి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం దంత వైద్య కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం సీఐ శ్రీ చంద్ర శేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దంత సమస్యలు అంతకంతకు పెరుగుతున్నాయని వాటికి చికిత్స అత్యంత ఖరీదైన వ్యవహారంగా ఉన్నదని పేర్కొన్నారు. నిమ్రా దంత వైద్య కళాశాల తక్కువ రేట్లకి రోగులకు దంత వైద్యం అందించడమే కాకుండా ప్రజలలో వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు నోటి ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు ఇచ్చారు. ర్యాలీ ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ముగిసింది. పీ.హెచ్.సీ. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫర్హీన్ తాను కూడా నిమ్రా వైద్య కళాశాల పూర్వ విద్యార్థిని అని, దంత వైద్య కళాశాల విద్యార్థులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య రెడ్డి, ప్రజారోగ్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సురేష్, ఓరల్ పెథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామానంద్, పరిపాల అధికారి అఫ్జల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కర్మయోగి భారత్ శిక్షణ కార్యక్రమంపై వర్చువల్ సమావేశం- జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగులందరూ ఈనెల 26వ తేదీలోగా కర్మయోగి భారత్ ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకుని ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ఐ గాట్ కర్మయోగి భారత్ శిక్షణ కార్యక్రమంపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి ఎఫ్ ఎం ఎస్ గుర్తింపు సంఖ్య కలిగిన ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆన్లైన్ ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో కర్మయోగి భారత్ ధ్రువీకరణ పత్రం పొందాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మొదట్లో సీనియర్ అధికారులు మాత్రమే కర్మయోగి శిక్షణ పొందారని, తాను కూడా ఇదివరకే శిక్షణ పొందానని, ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన సేవలందించేందుకు ఉద్యోగులందరూ శిక్షణ పొందాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి జిల్లా అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించి వారి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరి చేత ఈనెల 26వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో మూడు కోర్సులు ఉంటాయని, అందులో ఒకటి హార్ట్ ఇన్ గవర్నెన్స్ , రెండవది కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, మూడవది ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు ఉన్నాయన్నారు ఈ మూడు కోర్సులకు సంబంధించిన 3 వీడియోలు మొదట నుండి చివరి వరకు చూసిన తర్వాత వారు అడిగే ప్రశ్నలకు సమాధానం సరిగా చెప్పిన ఎడల ఒక ధ్రువీకరణ పత్రం విడుదలవుతుందన్నారు. ఒక్కొక్క వీడియో 20 నిమిషాల పాటు ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తొలుత ఐ గాట్ కర్మ యోగి భారత్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, అందులో సి ఎఫ్ ఎం ఎస్ ఐ డితో అనుసంధానమైన సెల్ ఫోన్ నంబర్తో లాగిన్ ఐ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్లో సమీక్షిస్తున్నారని ఆలోగా అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ సీనియర్ సలహాదారు వెంకటేశ్వర స్వామి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పాదచారుల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని చలివేంద్రాలు అవశ్యకత ఉంది- జి. కోటేశ్వరరావు.





**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండుతున్న వేసవిలో పాదచారులు దాహార్తినీ తీర్చేందుకు మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఐ 5 వ డివిజన్ లో తాడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు తాడిశెట్టి పుల్లయ్య, ఓసూరి రాఘవుల గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు పాదచారులకు బాగా ఉపయోగంగా ఉన్నాయని, వీటికి తోడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మరిన్ని చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావాలని ప్రజలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, మూడో డివిజన్ పార్టీ కార్యదర్శి కొండేటి శ్రీనివాసరావు, నగర మహిళా సమాఖ్య నాయకులు చాట్రగడ్డ అనిత, స్థానిక పార్టీ నాయకులు పి.వెంకన్న, బంగారు రంగారావు, కనకారావు, తాడిశెట్టి తంబి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కలిసిన ఇబ్రహీంపట్నం వైఎస్ఆర్సిపి నేతలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 20(వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం వైఎస్ఆర్సిపి సీనియర్ మునగాల శివారెడ్డి కుమారుడు మునగాల సుధాకర్ మరియు మునగాల జ్యోతి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ వారితో అధైర్యపడవలసిన అవసరం లేదని, అధికారపక్ష వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తప్పకుండా మళ్లీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడుతుందని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారు. మునగాల జ్యోతి మున్సిపాలిటీ 20 వ వార్డు కౌన్సిలర్ గా పోటీచేసి ఓటమిపాలయ్యారు. అప్పటి నుండి పార్టీ కోసం పనిచేస్తూ వైఎస్ఆర్సిపి విధేయులుగా ఉన్నారు.

## న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా గురజాడ ఉదయ శంకర్.





**కైకలూరు మార్చి 20 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరులో న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. 2024 25 సంవత్సరానికి జరిగిన ఎన్నికల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా గురజాడ ఉదయ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా రాగాని సుబ్రహ్మణ్యేశ్వర రావు, కార్యదర్శి కుమ్మరి కుంట కోటయ్య, సహాయ కార్యదర్శి బోడావుల ఇందిరా, కోశాధికారిగా గునుగుల జితేంద్రబాబు, గ్రంథాలయ కార్యదర్శిగా రజిమున్ని, క్రీడా కార్యదర్శిగా అడ్డగర్ల శాంతి స్వరూప్, సాంస్కృతిక కార్యదర్శిగా సరిపల్లి రత్నరాజు, మహిళా ప్రతినిధిగా కనుమూరి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం ఈనెల 27వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గురజాడ ఉదయ శంకర్ కు కైకలూరులోని పలువురు న్యాయవాదులు అలాగే ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## కైకలూరు కూటమి నాయకులు మధ్య కుమ్ములాటలు లేవు.

**350టన్నుల బియ్యం స్కాం లో మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ జైలుకి వెళ్లడం ఖాయం.**
**జనసేన తరఫున మాల్యాద్రి కి క్షమాపణలు చెబుతున్నాం.**
**9 నెలల అభివృద్ధి కనబడట్లేదా మీడియా సమావేశంలో జనసేన నాయకులు కొల్లి బాబి.**




**కైకలూరు మార్చి 20 (వార్తా ప్రభ)**ఈరోజు జనసేన నాయకులు కొల్లి బాబి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో కొల్లి బాబి మాట్లాడుతూ, కొన్ని పత్రికలు కైకలూరు నియోజకవర్గం లో 9 నెలలు జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక, కూటమిని విచ్ఛిన్నం చేయాలని ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ ప్రయత్నం చేస్తున్నారని, కొన్ని పత్రికల్లో కూటమి నాయకుల్లో గొడవలు ఉన్నట్లు సృష్టిస్తున్నారని అన్నారు. కూటమి ఆధ్వర్యంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, పంట కాలువలు బాగు చేయించడం, డ్రైనేజీ వస్తువులు బాగు చేయించడం, వంటి మంచి మంచి కార్యక్రమాలు జరుగుతుంటే, అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధిష్టానం నిర్ణయానికి కూటమి నాయకులు అంతా కట్టుబడి ఉంటామని అన్నారు. కూటమి నాయకుల్లో ఎటువంటి కుమ్ములాటలు లేవని అవాస్తవాలు ప్రచురించవద్దని మీడియా ప్రతినిధులను కోరారు. జనసేన కార్యకర్తల తరఫున టిడిపి నాయకులు మాల్యాద్రికి క్షమాపణ తెలియజేస్తున్నానని కొల్లి బాబి అన్నారు. ఇద్దరి మధ్య గొడవను పార్టీల మధ్య గొడవగా సృష్టించారని దూలం వినయ్, దూలం శ్యామ్ ఆగడాలు తట్టుకోలేక అధిక మెజార్టీతో కూటమిని ఎమ్మెల్యే కామినేని గెలిపించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ 350 టన్నుల కోట బియ్యం ఎగవేత కేసులో జైలుకు వెళ్లడం ఖాయమని, జనసేన నాయకులు కొల్లి బాబి అన్నారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు రాజకీయ జీవితం ముగిసిన కథ అని కూటమి నాయకులు అంతా ఐక్యతతో ఉన్నామని, కూటమిని విచ్ఛిన్నం చేయడానికి దూలం నాగేశ్వరావు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని జనసేన నాయకులు కొల్లి బావి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ తోట లక్ష్మి, సొంఠి రాజేశ్వరి, బోయిన రాజేష్, పుప్పాల సూర్య ప్రకాష్, తులసి పూర్ణ, మోరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ కొరకు ఖర్జూర పండ్లు అందజేత



**ఇబ్రహీంపట్నం, మార్చి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు వైసీపీ నాయకుడు, జగన్ ట్రాన్స్ పోర్ట్ అధినేత వుయ్యూరు శ్రీనివాస రెడ్డి గురువారం ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. కొండపల్లి పట్టణంలోని అన్ని మసీదులకు వెళ్లి ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక నిలుస్తుందన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కఠిన ఉపవాస దీక్షలు చేసే ముస్లింలకు ప్రతిఏటా ఖర్జూర పండ్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# కిమ్స్ శిఖర హాస్పిటల్ సంక్లిష్టమైన కరోనరీ ఇంటర్వెన్షనల్ విధానంలో రక్తనాళాల్లో అడ్డంకులు తొలగింపు

**శస్త్ర చికిత్సలు లేకుండా స్టంట్ల సాయంతోనే రోగికి చికిత్స**



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కిమ్స్ శిఖర హాస్పిటల్ లో మూడు సంక్లిష్టమైన కొరనరీ ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు విజయవంతంగా పూర్తి చేశారు, శస్త్రచికిత్స అవసరమైన కేసులు. ఈ హై-రిస్క్ కేసులు, ఈ కేసుల్లో చికిత్సకు కష్టంగా ఉండే కొరనరీ రక్తనాళాల్లో అవరోధాలను కలిగి ఉన్నవాటిని, ఆధునిక సాంకేతికతలు మరియు అత్యుత్తమ పరికరాలతో ఇంటర్వెన్షనల్ కార్డియాలజీకి కొత్త ముద్రను వేసాయి. మొదటి కేసు రక్తనాళాల్లో అడ్డంకులు, ఇది కేవలం ముడతలు ఉన్నది కాకుండా, తీవ్రంగా కాల్షియఫైడ్ (కల్షియం పెరిగిన) కూడా ఉండటం వల్ల, చికిత్స చేయడం అత్యంత కష్టం అయింది. రెండవ కేసు తీవ్రంగా కాల్షియఫైడ్ (కల్షియం పెరిగిన) రక్తనాళంతో ఉన్నది, అసాధారణ మూలం ఉన్నది, ఇది చికిత్సను మరింత కష్టతరం చేసింది. మూడవ కేసు బిఫర్కేషన్ రుగ్మతతో ఉంది, ఇది గతంలో ప్రయత్నించబడినప్పటికీ సాంకేతిక సమస్యల వల్ల పూర్తి కాలేదుబీ రోగిని శస్త్రచికిత్స కోసం పంపించారు. అయితే, కిమ్స్ సిఖరాలో అందుబాటులో ఉన్న ఆధునిక పరికరాల సహాయంతో, మూడు కేసులూ విజయవంతంగా పూర్తి అయ్యాయి మరియు స్టెంట్లతో చికిత్సను గురువారం గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్ విజయవంతంగా నిర్వహించారు. ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అజ్హర్ జమాన్ నేతృత్వంలో నిర్వహించారు, యూకే నుండి వచ్చిన కార్డియాలజిస్ట్ మరియు ఈ ఇంటర్వెన్షన్ల చికిత్సలో మార్గదర్శకత్వం అందించారు. ఇంట్రాకొరనరీ అల్ట్రాసౌండ్ (ఐ వి యు ఎస్), కొత్త కట్టింగ్ బలూన్లు, మైక్రో-క్యాథెటర్స్, మరియు డ్రగ్-ఎల్యూషన్ బలూన్ల సహాయంతో ఈ ఆధునిక పరికరాల ఉపయోగించి శస్త్రచికిత్స అవసరం లేకుండా సమర్థవంతమైన ఫలితాలను సాధించడానికి టిమ్‌కు సహాయం చేశాయి. డాక్టర్ పి నాగశ్రీ హరిత గారు, కిమ్స్ సిఖరాలో కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ శివప్రసాద్ , కాథ్‌ల్యాబ్ డైరెక్టర్ లు విజయవంతంగా చికిత్సలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిత మాట్లాడుతూ "మునుపటి రోజుల్లో, ఇలాంటి సమస్యలకు శస్త్రచికిత్స కోసం పంపించాల్సిన అవసరం ఉండేదదని. కానీ కొత్త సాంకేతికతలు మరియు పద్ధతుల ఉనికితో, ఇప్పుడు మేము అత్యంత తక్కువ ఆపరేషన్ అవసరం కలిగిన చికిత్సలను అందించగలుగుతున్నాము, ఇది రోగుల కోలుకునే సమయాన్ని మరియు ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఇలాంటి అరుదైన శాస్త్ర చికిత్సలు నిర్వహించడంలో కిమ్స్ శిఖర హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కిమ్స్ శిఖర హాస్పిటల్ రోగులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడంలో తన ప్రాముఖ్యతను మరింత ముందడుగు వేయడంతోపాటు వైద్య సాంకేతికత మరియు నైపుణ్యాలలో నిరంతర అభివృద్ధిలో ముందుకు సాగుతుందని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** :ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో పి.అనురాధ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న భూక్యా శ్రీను, తండ్రి పాలు అను వ్యక్తి రాజీనామా చేసినట్లు ఆమె వెల్లడించారు. సదరు ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కి తిరిగి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలియజేశారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మర్చి 21వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మైలవరం మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పుల్లూరు గ్రామనివాసి అయిఉండాలని, 10 వ తరగతి(టెన్త్ పాస్/ఫెయిల్) చదివి ఉండాలని, అభ్యర్థుల వయస్సు 40 సంవత్సరాలు ఉండవచ్చు అని,అలాగేMGNREGS జాబ్ కార్డు కలిగి, ఏదైనా సంవత్సరంలో కనీసం 25 రోజులు ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టుకి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ని కలిసిన ఎబివిపి బృందం



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర బృందం ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి ని కలసి ఉన్నత విద్యలో ఉన్నటువంటి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు. అంతేకాకుండా వెనుకబడినటువంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకి ప్రత్యేక గ్రాంట్ ని విడుదల చేసి వాటి యొక్క అభివృద్ధి చేయాలి అని అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగానే పేద విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కళాశాల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో జాతీయ విద్యా విధానాన్ని భేషరతుగా అమలు చేసి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చే విధంగా విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చే విధంగా ఆలోచనలు చేయాలని వారు కోరారు. ఏబీవీపీ జాతీయ కార్య సమితి సభ్యులు యచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో బిఎడ్ విద్య లో స్లీపింగ్ అడ్మిషన్లు ఎక్కువగా ఉన్నాయని వాటిపైన విచారణ జరిపి సరైన రీతిలో బిఎడ్ విద్య కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మరియు కామన్ అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అఖిల్ కుమార్ రెడ్డి , సురేంద్ర , పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి..

**పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్.**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** కలెక్టరేట్, నేడుప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో 73 పరీక్ష కేం ద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## జీరో పావర్టీ-పి4 ప్రారంభ సన్నాహాలను సమీక్షించిన ముఖ్యమంత్రి



**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ఈనెల 30న ఉగాది నాడు ప్రారంభి ంచనున్న జీరో పావర్టీ-పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్) కార్యక్రమం సన్నాహకాలను గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. స్వర్ణ ఆంధ్రఏ విజన్ 2047 మరియు పదిసూత్రాల కార్యాచరణ అమలులో భాగంగా,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 'జీరో పావర్టీ-పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్‌షిప్ (పి4)' కు రూపకల్పన చేస్తోంది. దీని ద్వారా ప్రజలు ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములుగా మరియు ప్రత్యక్ష లబ్ధిదారులుగా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. జీరో పావర్టీ - పి4 భాగంగా, తెలుగు సమాజంలో పై స్థాయిలో ఉన్న 10% (ఆర్థికంగా సంపన్నమైన కుటుంబాలు) మరియు విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారు, దిగువస్థాయిలో ఉన్న 20% (పేద కుటుంబాలకు) సహాయం, మార్గదర్శకత్వం అందించేలా మార్గాలను అన్వేషిస్తుంది. దీని ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించడం మరియు స్వర్ణ ఆంధ్ర అసలు విజన్ సాకారం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మహిళలు మరియు గ్రామీణ ప్రాంతాల నుండి పౌరుల అధిక స్థాయి భాగస్వామ్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. జీరో పావర్టీ - పి4 వంటి పరివర్తన విధానాలను రూపొందించేటప్పుడు పౌర సంప్రదింపులు మరియు పారదర్శకత ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. పి4 సంప్రదింపులలో పాల్గొని తమ విలువైన సూచనలు మరియు అభిప్రాయాలను అందించాలని సియం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ ప్రణాళికలో భాగంగా, ఆయన దీర్ఘకాలికంగా జీరో పావర్టీ - పి4 కార్యక్రమం నడవడానికి బాధ్యతాయుతమైన సొసైటీని ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వ వ్యూహాన్ని వివరించారు. పి4 సొసైటీని రాష్ట్ర వ్యాప్తంగా అనుబంధ చాప్టర్లతో మరియు ప్రైవేట్ రంగం యొక్క క్రియాశీల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉగాది రోజు ప్రారంభించనున్న జీరో పావర్టీ-పి4 ప్రారంభోత్సవానికి సమగ్ర సన్నాహాలు మరియు పౌర భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం.

***లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 సమావేశంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.***




**ముదినేపల్లి మార్చి 20 (వార్తా ప్రభ)** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అటువంటి పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ గారు అన్నారు. ఈ ఉదయం ముదినేపల్లి మండల పరిషత్ సమావేశపు మందిరంలో రాష్ట్ర ఎంపీపీ ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,స్థానిక ఎంపీపీ అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం %-% 1994 అమలుపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ,గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ,రెవిన్యూ, పోలీస్, అధికారులు సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసి పీఎన్ డిటి) చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు,స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు,ఆకస్మిక తనిఖీలను ఎన్ జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు. అలాగే గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. స్కానింగ్ ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరి ముఖ్యంగా మెడికల్ షాపుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాలు ప్రకారం,మందుల విక్రయం నిర్వహణ చేపడుతున్నదీ లేనిదీ డ్రగ్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. వైద్యులు ఇచ్చిన మందుల చీటీ ప్రకారమే మెడికల్ షాపుల్లో సంబంధిత మందులు విక్రయించాలన్నారు. దీనిపై సంబంధిత అదికారులు ముమ్మర తనిఖీలు చేపట్టాలని తనిఖీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలిక సంరక్షణకు గ్రామస్థాయిలో ఎఎన్ఎం లు,ఆశా వర్కర్లు,అంగన్వాడీల సిబ్బంధిని బాగస్వామ్యం చేసి 18 సంవత్సరాలు దాటిన బాలికలకు, గర్భిణీస్త్రీలకు లింగ నిర్ధారణ స్కానింగ్ పై అవగాహన కల్పించాలని తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో. ముదినేపల్లి ఎమ్మార్వో సుభాని, ఎంపీడీవో రామకృష్ణ, ముదినేపల్లి పీహెచ్ సి డా.శాంతి, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కు నామినేషన్ దాఖలు చేసిన జె.అఖిల రావు

**కూకట్ పల్లి, మార్చ్20(వార్తాప్రభ):**కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ కు ఈ నెల 27 న జరుగుతున్న ఎన్నికలలో భాగంగా



న్యాయవాది జె.అఖిల రావు ఈ రోజు సీనియర్ న్యాయవాదులు మరియు తన తోటి సహచర న్యాయవాదుల తో పాటు కలసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు జీపీ రాజేశ్వర్ రావు, నవనీత్ రావు, దండే శ్రీనివాస్ రావు, ప్రకాశ్ రావు,తాండ్రా రమేష్ గౌడ్, వినోద, ఆదిత్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, యాదయ్య, రాజేశ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అయినవిల్లి ఆలయంలో అడ్డగోలు దోపిడి

***- నామమాత్రంగా హోమాదులు***

***- సౌకర్యాలు మాత్రం నిల్...***

**అయినవిల్లి, మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**కోరిన కోర్కెలు తీర్చే ఆది గణపతిగా, కోనసీమలో వెలిసిన అయినవిల్లి గణపతి ఆలయం ఖ్యాతి చెందింది. ఈ ఆలయ దైవం గణపతి సాక్షిగా భక్తులను దోచుకుంటున్నారనేది అక్షర సత్యం .ఒక్క నారికేళం సమర్పించినంతనే కోరికలు తీర్చేస్వామిగా అయినవిల్లి విఘ్నేశ్వరుడు ఖ్యాతి పొందారు. అలాంటి ప్రసిద్ధ ఆలయంలో భక్తులు తమ ఈతిబాధలు తీరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆలయంలో జరిగే శ్రీలక్ష్మిగణపతి హెూమంలో పాల్గొనడం రివాజు. ఇలాంటి మహిమాన్విత గణపతి హెూమం ధరను ఇష్టానుసారం పెంచుతూ భగవంతుడిని భక్తులకు దూరంచేస్తున్న చందంగా మారింది. ఈ ఆలయంలో గణపతిహెూమం రూ.200/- చెల్లిస్తే దేవస్థానం వారే అన్ని సదుపాయాలు కల్పించేవారు. మొదట్లో కేవలం ఆదివారాలు మాత్రమే ఉదయం 11గంటల నుంచి హెూమం ప్రారంభించేవారు. తదుపరి గణపతి హెూమం ధరను రూ.300 పెంచడంతోపాటు వారంలో అన్నిరోజులు జరిగేలా దేవస్థానం ఏర్పాట్లు చేసింది. క్రమేపీ గణపతి హెూమం రోజురోజుకు పెరుగుతున్న భక్తులను దృష్టిలో వుంచుకుని టికెట్ ధరను రూ.500/- కి పెంచడం గమనార్హం. టికెట్ చెల్లించిన భక్తులు స్వయంగా పూజలో కూర్చునే అవకాశం ఉందని ప్రచారం చేశారు. శ్రీలక్ష్మిగణపతి హెూమాన్ని వైదిక సంప్రదాయబద్ధంగా నిర్వహించే విధానంలో స్వామివారికి క్షీరాన్నం, తామరపూలు, ఉండ్రాళ్లు, చెరకుముక్కలు, బెల్లంముక్కలు, వెలగపండ్లు, అటుకులు, పేలాలు. గరికపత్రి, సుగంధ ద్రవ్యాలు, ఆవునెయ్యి వినియోగిస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో హెూమ కార్యక్రమాన్ని ఆలయ పూజారులు ఆధ్వర్యంలో పూర్తి చేసేవారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సకల కార్యములందు విజయం, పనులు త్వరితగతిన పూర్తవడం, పరీక్షలయందు విజయం, ఉద్యోగప్రాప్తి, ఈతిబాధలు




తొలగుతాయని భక్తుల విశ్వాసం. నేడు మాత్రం తూతూ మంత్రంగా ఈ తంతు ముగుస్తోంది. కొద్దినెలల కాలంలోనే లక్ష్మీగణపతి హెూమం టికెట్ ధరను రూ.500/- నుంచి రూ.1116/-కు పెంచడం దేనికి సంకేతమో ఆలయ అధికారులకే ఎరుక. ఈ హెూమంలో పాల్గొన్న భక్తులకు కేవలం పూర్ణాహుతి సమయంలో ఒక కురిడి, రెండు కొబ్బరికాయలు, దర్శనానంతరం ఒక రవ్వలడ్డూ, విభూతి ప్యాకెట్ ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. ఒకవేళ ఎవరైనా దాతలు ఏదైనా పుస్తకాలు ప్రచురించి ఇస్తే మాత్రం అవి పంచిపెట్టడం రివాజు. సాధారణంగా రూ.1000/- పైబడి వసూలు చేసే పూజల్లో మన ప్రసిద్ధ దేవాలయాలైన తిరుపతిలో స్వామివారి కల్యాణం చేయిస్తే కండువా, జాకెట్ తోపాటు రెండు లడ్లు భక్తులకు ప్రసాదంగా అందిస్తారు. శ్రీశైలం, ద్వారకా తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో సైతం స్వామివారి పేరుతోవున్న కండువా, చీర, ప్రసాదం అందిస్తారు. కానీ అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో మాత్రం భక్తులనుంచి పూజాటికెట్ల ధరలు పెంచుకుంటూ ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. అంతేకాకుండా గణపతి హెూమం చేసే సమయంలో తూతూ మంత్రంగా హెూమ ద్రవ్యాలు వినియోగిస్తూ కార్యక్రమాన్ని మమ అనిపిస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. దానికి తోడు వేసవి కావడంతో ఆలయంలో దర్శనానికి వచ్చే భక్తులు ఎండకు తమ కాళ్లు మాడిపోతున్నాయని వాపోతున్నారు. కనీసం ఆలయ ప్రాంగణంలో కూల్ పెయింట్ కూడా దేవస్థానం అధికారులు వేయించ లేని దుస్థితి. భక్తుల విరాళాల కోసమే తప్ప సౌకర్యాల కల్పనలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఆకస్మాత్తుగా లక్ష్మిగణపతి హెూమం టికెట్ ధరను పెంచడంతోపాటు ఆలయంలో కల్పించాల్సిన సౌకర్యాలపై ఆలయ ఈవోను వివరణకోరగా ఈ ధరలు రెండేళ్ల క్రితమే పెంచేశామని చెప్పడం కొసమెరుపు. గతంలో రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో భక్తులు బయటనుంచి స్వామివారిని దర్శనం చేసుకునేలా ఆలయం బయట గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ విగ్రహాన్ని ప్రస్తుత ఈవో అక్కడ నుంచి తొలగించడం కొసమెరుపు. ఈ ఉదంతంపై భక్తులు పలువురు ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇకనైనా భక్తుల మనోభావాలు గండికొడుతున్న ఇటువంటి చర్యలపై దేవదాయశాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చ్20(వార్తాప్రభ):**ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలతో కల్పించడంతో పాటు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నూతన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమయానుసారం పిల్లల ఎత్తు, బరువు పరీక్షించాలని, పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.

# యువత కేరింతల నడుమ జోరుగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకలు....





**కుత్బుల్లాపూర్ మార్చి 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సందర్భ ంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు తమ అభినందనలు తెలియజేస్తూ. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బంగారు భవిష్యత్తు నిర్ణయించేది చదివే

## -బారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):** బంగారు భవిష్యత్ ను నిర్ణయించేది చదువేనని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడించారు.కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాల్లో నిలువాలని విద్యార్థులకు సూచించారు.గురువారం మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు,పెన్నులను బహుమతికి అందజేశారు.పరీక్షల సమయం కావడంతో ఎవరూ ఆందోళన చెందకుండా,నిబద్ధతతో చదవితే మంచి మార్కులను సాధించడం సులువు అని స్టూడెంట్స్ కు సూచించారు.చదువుకు కుల, మతాలతో సంబంధం లేదని, ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు ఉపయోగపడేది కేవలం చదువేనని వెల్లడించారు. చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,స్కూల్ కి మంచి పేరును తీసుకురావాలన్నారు.చదువును బట్టి సమాజంలో గౌరవాలు దక్కుతాయన్నారు.ఎంత ఎత్తుకు ఎదగాలన్నా దానికి చదువు ఒక్కటే మార్గమన్నారు.పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు, చదివిన స్కూల్ కు మంచి పేరును తీసుకువచ్చేలా, భవిష్యత్ కి ఇప్పటి నుంచే బాటలు వేసుకుంటూ ముందుకు వెళ్లాలని రవీందర్ యాదవ్ విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు క్రమపద్ధతిలో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

# మహిళా రైతులకు వ్యవసాయానికి సబ్సిడీపై పరికరాలు


## ఈ అవకాశాన్ని వినియోగించుకోండి- ఏ డి ఏ వుల్లోజి నరసింహారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం డివిజన్ వ్యవసాయ అధికారి సంచారకుల ఏ డి ఏ వుల్లోజి నరసింహారావు వారి సూచనలు మేరకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా ఈ ఆర్థిక 2025-26 సంవత్సరానికి వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు రైతులకు సబ్సిడి పై అందిస్తామని సహాయ వ్యవసాయ సంచాలకులు, కొత్తగుడెం వారు తెలిపారు.ఈ పథకంలో కేవలం మహిళా రైతులకు మాత్రమే సబ్సిడిలో యంత్ర పరికరాలు అందించబడతాయని అన్నారుడివిజన్ ల వారిగా అందుబాటులో ఉన్న పరికరాల వివరాలుసబ్బిడి, యూనిట్ల వారీగా ఒక్కోదానికి మాత్రమే ఇవ్వబడును 1, బ్యాటరీ స్ప్రేయర్లు 25 యూనిట్లు, సబ్సిడీ ఒక్కొక్క దానికి 1000/-2, పవర్ స్ప్రేర్లు 26 యూనిట్లు సబ్సిడీ ఒక్కొక్కదానికి 900/-3, గట్లు వేసే యంత్రం (Non 3 యూనిట్లు ఒక్కదానికి సబ్సిడీ13,000/-4, గట్లు వేసే యంత్రం 4 యూనిట్లు ఒక్కదానికి సబ్సిడీ,1,20,000/-5, ట్రాక్టర్ పనిముట్లు 16 యూనిట్లు ఒక్కదానికి సబ్సిడీ 19400/-6, రోటోవేటర్లు 12 యూనిట్లు ఒక్కదానికి సబ్సిడీ"48,000/-7, సీడ్ డ్రిల్ రెండు యూనిట్లు ఒక్కదానికి సబ్సిడీ 30000/-8, బ్రష్ కట్టర్ ఒక యూనిట్ ఒకదానికి సబ్సిడీ 35000/-9, పవర్ టిల్లర్ 1 యూనిట్ ఒకదానికి సబ్సిడీ 100000/-10, పవర్ వడర్ 1 యూనిట్ ఒక దానికి సబ్సిడీ 35,000/- యంత్ర పరికరాలను సబ్సిడీ పై పొందుటకు ఆసక్తి గల రైతులు అప్లికేషన్ ఫామ్ మరియ ఇలర్ విమాల కోరకు కొత్తగుడెం డివిజన్ లోని సంబంధిత మండల వ్యవసాయాధికారి,కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. నేడు చివరి తిదే అనాగా ది.21-03-2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి తదుపరి అప్లికేషన్లు తీసుకున్న బడవని మహిళా రైతులు ఈ అవకాశం సద్వినం చేసుకోవాలని వారు తెలిపారు

# కైకలూరు నుండి ప్రతి శనివారం ఐదు గంటలకు వాడపల్లికి బస్సు సౌకర్యం.

## వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలి.కీర్తి రాంప్రసాద్.



**కైకలూరు మార్చి 20 (వార్తా ప్రభ)** ప్రతి శనివారం వాడపల్లికి పెక్కుమంది వెంకటేశ్వర స్వామి భక్తులు ప్రయాణమౌతున్న విషయం మనకు అందరికీ విధితమే,వారికి సరైన బస్సు సౌకర్యం లేక చాలా ఏ ప్రయాసలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని భారతీయ జనతా కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి రామ్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే,ఏలూరు ఏపీఎస్ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి పి టి ఓ రామ్ అయినటువంటి వరప్రసాద్ కి వాడపల్లి భక్తుల విషయం చెప్పగా,వారు వెంటనే సహృదయంతో వచ్చే శనివారం అనగా 22 మార్చి 2025 నుండి ప్రతి శనివారం ఉదయం ఐదు గంటలకు కైకలూరు నుండి వాడపల్లికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని,నిర్దిష్టమైన హామీ ఇచ్చారు.కనుక వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని, భక్తులు ఏ విధంగాను ఇబ్బంది పడకుండా క్షేమంగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని రావలసిందిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా కోరుతుంది. వాడపల్లి భక్తుల సమస్యను వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగానే వారు వెంటనే స్పందించి భక్తుల సాధక బాధకాలు దృష్టిలో పెట్టుకుని వెంటనే కైకలూరు నుంచి బస్సు వేయటం,వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల తరపున నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అని కీర్తి రామ్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు కిసాన్ మోర్చా అన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):** నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్లో గల హుడా కాలనీ ఫేస్ టు లో గల శిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో మెడికవర్ చందానగర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత,రక్తపోటు, షుగర్,పల్స్, ఈ.సీ.జీ.బీ. యం. డి. మొదలగు పరీక్షలు నిర్వహిం చారు.వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ తేజ (కౌ డెంటల్),విజన్ ఐ కేర్ డాక్టర్ నజీర్ తదితరులు వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ,ధ్యానము,నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్, పాలు,పాల ఉత్పత్తులు,చేపలు ,గ్రుడ్లు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు.అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల ని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఆలయ కమిటీ నాయకులు శ్రీనివాసరావు,రామిరెడ్డి, రాజయ్య,సిద్ధిరాములు,శ్రీనివాస నాయక్, కిషోర్ బాబు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీనివాస్, శివరామిరెడ్డి,బాలరాజు,అలాగే హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో 102మందికి వైద్యసేవలు అందించారు.

# చెరువులో మట్టి నింపే వారిపై కేసులు.

## ఎమ్మెల్యే గాంధీ ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలసి చెరువులను సందర్శించిన హైడ్రా కమీషనర్



**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం పెద్ద చేరువులో మట్టి నింపుతున్నారని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ఇచ్చిన సమాచారం మేరకు చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అధికారులతో కలిసి ఏవి.రంగనాథ్ సందర్శించారు కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి చెరువులో మట్టి నింపుతున్న ప్రాంతాలను ఏవి.రంగనాథ్ పరిశీలించారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువులో మట్టి నింపుతున్న వారిపై ఇప్పటికే కేసులు పెట్టడం జరిగిందని,హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక చెరువుల్లో మట్టి నింపినవారిపై తామే నేరుగా కేసులు పెడతామని ఆయన చెప్పారు.గంగారం చెరువుకి సంబంధించి అన్ని శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు..భూమి తమది అని చెబుతున్నవారు అన్ని పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు మట్టి డంపింగ్ కు అడ్డుకట్ట వేస్తామని ఆయన స్పష్టం చేశారు.గంగారం చెరువులో ఐదు ఎకరాలు కబ్జాకు గురైందని ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ సమాచారం మేరకు రావడం జరిగింది తేలిపారు.అనంతరం చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గంగారం పేద్ద చేరువు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ చేరువు సుందరికరణ పనులు చేపట్టడం జరిగిందని..చేరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ కు సంబంధించిన సమస్యలు ఉంటే హైడ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొన్నాలని సుచించారు.ఈ కార్యక్రమాంలో స్థానిక కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరానికి బడ్జెట్ లో భారీ కేటాయింపుల పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):**2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రివర్యులు భట్టి విక్రమార్క శాసనసభలో మొత్తం రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించి,భాగ్యనగరానికి భారీగా కేటాయింపులు చేసినందుకు గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రులు బట్టి విక్రమార్క,దుద్దిల శ్రీధర్ బాబు,దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్ గడ్డం ప్రసాద్,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటానికి నియోజకవర్గ నాయలులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాజధాని నగరం హైదరాబాద్ కు నిధుల వరద కేటాయించడం చాలా హర్షించదగ్గ విషయమని,హైదరాబాద్ రైజింగ్ పేరిట ఇక్కడ ప్రపంచస్థాయి ప్రమాణాలు కల్పించాలని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అదే స్థాయిలో నిధులు కేటాయించిందని తెలిపారు.గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధిలో కీలకమైన జీహెచ్‌ఎంసీపై సర్కారు ప్రత్యేక దృష్టి పెట్టి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్‌ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించడం చాలా సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్,జీవి రెడ్డి,రాజు,హున్య నాయక్,ప్రసాద్ తన్నీరు,డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,బ్రహ్మయ్య యాదవ్,కిట్టు,వెంకట్ రెడ్డి,శ్యామలేట్ కృష్ణ,ప్రభు,సత్తిరెడ్డి,బాబ్జి,శ్యామ్,లోకేష్,కేశవులు,రాంబాబు,రందస్,బసవరాజ్,కృష్ణ ముదిరాజ్,హుస్సేన్,మైనారిటీ నాయకులు మునఫ్ ఖాన్,ముక్తార్,ఇస్మాయిల్,హనీఫ్,ప్రేమ యాదవ్,సురేష్,కోటేశ్,స్వామి,చందు,శ్రీను నాయక్,ప్రేమ,రఘు,సంజయ్,ధనరాజ్,సర్దార్ మహిళలు అనిత,మంజుల,సీతమ్మ,సావిత్రి,రమ్య,నళిని,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

## వేడుకలలో పాల్గొన్న నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు





**కుత్బుల్లపూర్ మార్చి 20 (వార్తాప్రభ) :** మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు గురువారం ఆయనను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిజాంపేట్ లో సఫాయి కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి రాజన్న తోడుగా కార్యకర్తలు అందరూ నిలవాలని ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# రంజాన్ మాసం పవిత్రమైనది

## - ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు గాంధీ,మాజీ కేంద్రమంత్రి సర్వే తదితర ప్రముఖులు




**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):**రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ముసాపేట లో సీనియర్ నాయకులు మోయిజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దెట్కువ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్"మరింతగా పరిఢవిల్లాలని,రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పీఏసి చైర్మన్ గాంధీ అభిలషించారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం,సంస్కారం అలవడుతుందని,మతసామరస్యానికి ప్రతీక,అందరూ కల్సి ఉండాలని,అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి,సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సతీష్ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వండి

## -ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ వినతి.



**హైదరాబాద్, మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**మండల్ కమిటీ చైర్మన్ బిందెశ్వర ప్రసాద్ మండల్ మనవడు సూరజ్ మండల్ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో ఉన్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి యాదవ్ కార్యాలయంలో సూరజ్ మండల్ మరియు రఘువీరారెడ్డి బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం గురించి పోరాటం గురించి చర్చిస్తున్న సందర్భం తెలుసుకొని బేరి రామచంద్ర యాదవ్ బృందం హుటాహుటిన వెళ్లి రఘువీరా రెడ్డి యాదవ్ ని, సూరజ్ మండల్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి చర్చించడం జరిగింది. చర్చల్లో భాగంగా అనేక విషయాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా భారతదేశంలోని పేదరికం సామాజిక న్యాయం బీసీ ఎస్సీ ఎస్టీ లకు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం గురించి ఇద్దరు పెద్దలతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు ఒట్టే జానయ్య యాదవ్, యాదవ రాజ్యాధికార సమితి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నగేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, కృష్ణ గౌడ్, అశోక్ పద్మశాలి, రజక సంఘం మూర్తి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది : మంత్రి నారా లోకేష్







**హనుమాన్ జంక్షన్,మార్చి 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్యపరంగా వేగవంతంగా పని పనిచేస్తోందని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ద్వారక తిరుమలరావు, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లే ల్యాండ్ కంపెనీ ప్రతినిధులతో కలిసి బాపులపాడు మండలం మల్లవల్లిలోని అశోక్ లేల్యాండ్ నూతన బస్సు ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించారు. తొలుత మంత్రి అశోక్ లేల్యాండ్ యూనిట్ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద నుంచి కంపెనీ తయారు చేసిన నూతన విద్యుత్ (డబల్ డెకర్) బస్సులో ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన మొక్కను నాటిన అనంతరం రిబ్బన్ కత్తిరించి ప్లాంటును ప్రారంభోత్సవం చేశారు. ప్లాంట్ లోపల అశోక్ లేల్యాండ్ కంపెనీ చరిత్రను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. అనంతరం కంపెనీ తయారు చేసిన వివిధ రకాల విద్యుత్ వాహనాలలో లోపలికి ప్రవేశించి ఆసక్తిగా పరిశీలించారు. పిమ్మట మంత్రి జెండా ఊపి కంపెనీ నూతన విద్యుత్ బస్సులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 90 రోజుల్లో అశోక్ లేలాండ్ ఉత్పత్తిని ప్రారంభించినందుకు సంస్థ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. 2023 ఆగస్టు 24వ తేదీన తాను ఎన్నికల పాదయాత్రలో ఇక్కడికి వచ్చినప్పుడు మరల అశోక్ లేలాండ్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చానన్నారు. ప్రస్తుతం ప్రారంభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 2019-24 మధ్య కాలంలో పరిశ్రమలు నెలకొల్పుటకు చాలా ఇబ్బందుల ఎదురయ్యాయన్నారు. పవర్ పర్చేస్ అగ్రిమెంట్లు రద్దు అయ్యాయన్నారు. దీంతో పారిశ్రామిక రంగంలో ఒక అభద్రతా భావం ఏర్పడిందన్నారు. పారిశ్రామికవేత్తలు ముఖ్యంగా అశోక్ లేలాండ్ అమర్ రాజా వంటి ప్రముఖ కంపెనీలు తమ పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టాలా వద్దా పునరాలోచనలో పడ్డాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఒకదానికొకటి అనుసంధానమై వెళ్లాల్సి ఉందని ప్రజలందరూ కోరుకున్నారన్నారు. 2018లో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అశోక్ లేలాండ్ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని చేశారన్నారు. రాష్ట్రంలో వ్యాపారం పున ప్రారంభించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆ దిశగా దృష్టి సారించి మరల అశోక్ లేలాండ్ వంటి సంస్థలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు ఆ ప్రకారంగా రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అశోక్ లేలాండ్ యాజమాన్యానికి చెప్పడం జరిగిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారిని కోరామన్నారు. మొత్తం 75 ఎకరాల్లో మొదటి దశలో 45 ఎకరాలు అభివృద్ధి పరిచారన్నారు. సంవత్సరానికి 2400 బస్సులు తయారీ సామర్థ్యంతో ఈ ప్లాంట్ మొదలైందని భవిష్యత్తులో 4 వేల బస్సులు తయారయ్యే దిశగా ముందడుగు వేయనుందన్నారు. ఈ కంపెనీలో రాష్ట్రంలోని యువతి యువకులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా కార్మికులు పనిచేస్తున్నారని, ముఖ్యంగా మొదటి దశలో రాష్ట్రంలోని 600 మందికి ఉపాధి అవకాశాలు లభించడం గొప్ప విషయం అన్నారు. రెండవ దశలో ఏపీఎస్ఆర్టీసీ సహకారంతో మరింత పురోభివృద్ధి సాధించి మరో రెండువేల ఉద్యోగాలు లభించనున్నాయన్నారు దీంతో నిరుద్యోగుల కుటుంబాలు పేదరికం నుండి బయటపడేందుకు వీలుందన్నారు. అశోక్ లేలాండ్ ప్రైమరీ ఉద్యోగాలతో పాటు సెకండరీ ఉద్యోగాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్లాంట్లు లో కటింగ్ ఎడ్జ్ బస్సుల నిర్మాణమే కాకుండా విద్యుత్ బస్సులు కూడా తయారు కావడం శుభ పరిణామన్నారు. అశోక్ లేలాండ్ కంపెనీ ప్రధానమంత్రి ఆత్మ నిర్భర్ భారత్ దార్శనికతలో భాగం అన్నారు. ప్రజలందరూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మక అశోక్ లే ల్యాండ్ సంస్థ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఇలాంటి పరిశ్రమలు తెచ్చే ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. నాడు శంకుస్థాపన చేసినపుడు ఏపీకి తలమానికంగా నిలుస్తుందని భావించామని, అతి తక్కువ కాలంలోనే ప్రారంభానికి సిద్ధమైనప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఉత్పత్తి చేయలేకపోయిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం ఎంతో శ్రమిస్తున్నారని, అధికారంలోకి రాగానే ప్రధానిని తీసుకొచ్చి 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారని అన్నారు. అదే బాటలో మంత్రి లోకేష్ జూమ్ కాల్ లో మాట్లాడి విశాఖలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను తీసుకొచ్చిన సందర్భాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అశోక్ లేలాండ్ ఉత్పత్తులు దేశ విదేశాలకు తరలించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, జల రవాణాను ప్రోత్సహిస్తూ పారిశ్రామిక రంగానికి చేయుతనిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటో మొబైల్ రంగంలో అశోక్ లే ల్యాండ్ రికార్డులు సృష్టిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికంగా నిలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ 2023లో మల్లవల్లి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నిలిచిపోయిన అశోక్ లే ల్యాండ్ యూనిట్ ను తిరిగి నేడు ప్రారంభించి తన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఆ దిశగా ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో ఉద్యోగకల్పనలో కీలకమైన మల్లవల్లి పారిశ్రామికవాడను మరింత అభివృద్ధి చేస్తామని, పరిశ్రమల ఏర్పాటుతో రాబోయే రోజుల్లో మల్లవల్లి దేశంలో మేటిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో హిందూజా గ్రూప్ చైర్మన్ అశోక్ పి హిందూజా, అశోక్ లే ల్యాండ్ చైర్మన్ ధీరజ్ హిందూజా, ఎండి సీఈవో షేను అగర్వాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ ఎండి ఎం.అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ సీతారామ్, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, అశోక్ లే ల్యాండ్ కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అదే జోరు.. హుషారుతో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల..





**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలు సందడి వాతావరణంలో కొనసాగుతున్నాయి. రెండో రోజు బుధవారం వివిధ క్రీడాంశాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హుషారుగా పాల్గొన్నారు. రెండో రోజు పోటీల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ కెప్టెన్సీలో ఎమ్మెల్యే రాము ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్ జట్టు ఫైనల్ పోటీల్లో.. మంత్రి సత్య కుమార్ యాదవ్ టీంపై విజయం సాధించింది. 100మీటర్ల విభాగంలో జరిగిన పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము తృతీయ స్థానంలో నిలిచారు. రెండో రోజు బుధవారం నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో తొలిరోజు జోరు, హుషారు తగ్గకుండా ఎమ్మెల్యే రాము ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాము ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లు వివిధ క్రీడా విభాగాల్లో గురువారం పాల్గొంటాయని గుడివాడ ప్రజా వేదిక కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## శ్రీ కాళహస్తి కాలనీకి మంచినీళ్లు ఇవ్వాలి -సిపిఎం




**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీకాళహస్తి కాలనీ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు కాలనీలో సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో అరకొరగా నీళ్లు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. పైపులైన్లు వేసిన తర్వాత కూడా నీటి సరఫరా జరగని కారణంగా ప్రజలు వేసవికాలంలో త్రాగునీటికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఉదయం శ్రీకాళహస్తి కాలనీ సచివాలయం కార్యదర్శి కోటయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ కొండ, ఎల్ సురేంద్ర, స్థానికులు ఎం మంగమ్మ, బి లక్ష్మి , ఎం లోకేశ్వరి, భవాని, రంగారావు, ఏ వెంకటేశ్వరరావు, యస్. క్రీస్తురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ అనేది ఒక వ్యసనము.. జీవితాలు నాశనం అవుతాయి..

● యువత తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.. గుడివాడ వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్



**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఐపీఎస్ మరియు గుడివాడ పట్టణ డిఎస్పి ధీరజ్ వినీల్ ఉత్తర్వులు మేరకు గుడివాడ పట్టణ వన్ టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీ నుంచి ఐపీఎల్ మ్యాచ్ లు జరగబో తున్నందున యువత తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ పెట్టడం వల్ల లక్షలాది రూపాయలు పోగొట్టుకొని అవి కట్టే మార్గంలో సెల్ఫీ తీసుకొని మాకు ఆత్మహత్య శరణ్యమని వారు ప్రాణాలు విడుస్తున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ అనేది ఒక వ్యసనమని ఆ వ్యసనానికి అలవాటు పడితే వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఇలాంటివి జరగకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. పోలీసులు ఎంత చెప్పినా కూడా.. నేటి యువత ఆన్లైన్ బెట్టింగ్ లు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే కేసులు కూడా పెడతామని హెచ్చరించారు. గుడివాడ పట్టణ ప్రజలు మీకు ఏదైనా సమాచారం తెలిస్తే గుడివాడ పట్టణ వన్ టౌన్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే కొంతమంది యువత బైకులకు సైలెన్సర్లు తీసివేసి భారీగా శబ్దాలు చేస్తూ ఉండటం వల్ల గుండెపోటు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని, గుడివాడ పట్టణంలో ఉన్న బైక్ మెకానిక్ లకు తెలియజేయునది ఏమనగా.. యువత ఎవరైనా మీ వద్దకు వచ్చి సైలెన్సర్లు తీసివేయండి అని చెప్పిన యెడల మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా వన్టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

## గుడివాడలో లక్ష్మి టయోటా నూతన షోరూమ్ ప్రారంభం



**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రముఖ ఆటోమొబైల్ బ్రాండ్ టయోటా తన నూతన లక్ష్మి టయోటా షోరూమ్‌ను గుడివాడలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ రవాణా అధికారి (రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్) ఎన్.యు.ఎన్.ఎస్ శ్రీనివాస్ హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. అలాగే, స్థానిక ఫైనాన్స్ ప్రతినిధులు, బ్యాంకర్లు మరియు వ్యాపార ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి టయోటా సిఇఓ రామకృష్ణ మాట్లాడుతూ, గుడివాడలో మా కొత్త షోరూమ్‌ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. టయోటా కస్టమర్లకు ప్రీమియం సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ, "ఈ కొత్త బ్రాంచ్‌లి ద్వారా గుడివాడలోని టయోటా కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించనున్నాము. అత్యాధునిక టయోటా మోడల్స్, టెస్ట్ డ్రైవ్ సదుపాయాలు, ఫైనాన్స్ ఆప్షన్స్ మరియు ఉత్తమ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి" అని చెప్పారు. అలాగే టయోటా ప్రీమియం కార్లను ప్రత్యక్షంగా అనుభవించేందుకు గుడివాడ లక్ష్మి టయోటా షోరూమ్‌ను సందర్శించాలనీ అని నిర్వాహకులు కోరారు.

## మాజీమంత్రి పేర్నిని, మాజీ ఎంపీ నందిగంలను కలిసిన గుడివాడ నియోజకవర్గ నాయకులు



**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీలో ఇటీవల నూతనంగా పదవులు పొందిన నియోజకవర్గంలోని నాయకులు మాజీమంత్రి పేర్ని వెంకట్రామయ్య ను (నాని), మాజీ ఎంపీ నందిగం సురేష్ లను గురువారం మర్యాదపూర్వకంగా తాడేపల్లిలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నూతనంగా పదవులు పొందిన వారు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నూతనంగా పదవులు పొందిన నియోజకవర్గంలో నాయకులు పెయ్యల ఆదాం, కారే జోసఫ్, కందుల నాగరాజు, కోట ప్రోలు నాగు, వెంపటి సైమన్, కొర్నిపాటి గణపతి ఉన్నారు.

**వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజే ఆర్ సుధాకర్‌ను కలిసిన విక్టర్.. :** వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌ను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని విక్టర్‌కు సూచించారు.

## రెండు వేర్వేరు చోట్ల స్వల్ప అగ్నిప్రమాదాలు..

● గుడివాడ అగ్నిమాపక సిబ్బంది స్పందనతో తప్పిన పెనుప్రమాదాలు..





**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** గుడివాడ -విజయవాడ రోడ్డు హెచ్.పీ పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న టీ స్టాల్ బడ్డీ కొట్టు గురువారం ఉదయం అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ క్రమంలో గుడివాడ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది వెను వెంటనే స్పందించి ఈ ప్రమాదం చుట్టుపక్కలకు వ్యాపించకుండా నియంత్రించడం జరిగింది. ఈ ప్రమాదంలో పండిట ఏలియా అనే వ్యక్తి యొక్క చెక్కతో చేసిన బడ్డీ కొట్టు, గ్యాస్ రెగ్యులేటర్ మొదలైనవి కాలిపోయినవని అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నారు.

**అప్పికట్టల గ్రామం శివారులో.. :** గురువారం పెదపారపూడి మండలములో వరిగడ్డితో వెళుతున్న ట్రాక్టర్ అగ్ని ప్రమాదం గురవగా.. డ్రైవర్ వెంటనే గడ్డిని రోడ్డు మధ్యలో దించివేసి ట్రాక్టర్ తో సహా వెళ్లిపోవడం జరిగింది. ఆ గ్రామంలో ఉన్న శివకుమార్ అనే వ్యక్తి గుడివాడ అగ్నిమాప కేంద్రానికి తెలుపుగా వెనివెంటనే వెళ్లి అగ్ని ప్రమాదాన్ని నియంత్రణ చేయడం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో రెండు ఎకరాల గడ్డి, సుమారు నష్టం 15000 రూపాయలు ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు.

## స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం..



**గుడివాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ లైఫ్ ప్యాట్రన్ సభ్యులు వాకర్ కొనుకొల్లు సూర్యనారాయణ రావు మనవరాలు చిరంజీవి వేద సహస్ర పుట్టినరోజు సందర్భంగా.. గురువారం మెయిన్ రోడ్ లోని పార్కు నందు గల అన్నా క్యాంటీన్లో అన్నార్తులకు ఉచిత టోకెన్లు ఇచ్చి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాకర్స్ 204 జిల్లా ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ఇంట్లో శుభకార్యాలు నిర్వహించుకునే బదులు ఇలా అన్నార్తులకు సహాయ సహకారాలు అందించి వారికి ఉచితంగా అన్నదానం నిర్వహించడం ముదావహం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, కోశాధికారి తమ్మినేని రామ్మోహన్రావు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, కందిపల్లి సూర్యనారాయణ, మసిముక్కు వెంకటేశ్వరరావు, పొన్నూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కీ చెందిన వారి పై అక్రమ కేసులు

● రాష్ట్ర వై.ఎస్.ఆర్. పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల



**పెనుగంచిప్రోలు, మార్చి 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి.మాజీ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ లకు చెందిన వైసిపి కార్యకర్తలను టార్గెట్ చేసి వారి మీద అక్రమ కేసులు బనాయించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ ఎస్సీ కమిషనర్, జాతీయ బీసీ కమిషనర్,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషనర్ కు పోలీసులు పై ఫిర్యాదు చేశామన్నారు. అక్రమ కేసులు బకాయించిన వారు వారి కుటుంబాలు రెక్కడితే గాని డొక్కాడదు అన్నారు,నిరుపేద యువకులపై కేవలం రాజకీయ కక్షతోనే నాన్ బైలబుల్,అక్రమ కేసులు బనాయించారన్నారు. పేదలను ఇబ్బంది పెట్టే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు. 500మంది పోలీసులు అనవసరంగా నియమించి తిరణాల కార్యక్రమాన్ని రసాభాస చేశారన్నారు. తిరుణాలలో జాయింట్ వీల్ కు సంబంధించినటువంటి తొట్టి ఊడిపడి ఒక వ్యక్తి మరణించి మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి స్థానిక ఎస్సై సీఐ బాధ్యత వహించాలనీ,. పుట్టింటి పసుపు కుంకుమలు అమ్మవారి ఎక్కువ భాగం కింద పడిపోవడానికి పోలీస్ శాఖ తీవ్ర నిర్లక్ష్య వైఖరి కారణమే అన్నారు.. దీనికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలన్నారు. మూడు గంటల పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభ బండ్లను ఉద్దేశిపూర్వకంగా నిలిపివేసి తెలుగుదేశం పార్టీ వారిచే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభ బండలపై పోలీసుల సహకారంతో దాడి జరిగిందన్నారు... తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్లుగా పోలీసులు డ్యూటీ చేశారనీ రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామంలో నిరుపేద వర్గాలకు చెందిన యువకులను కొందరు నాయకుల సహకారంతో అక్రమ కేసుల్లో ఇరికించారన్నారు.జైలుకు వెళ్లిన వారు ఎవరు రాళ్లు విసరలేదనీ ,వాళ్లు అమాయకులు నిర్దోషులన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే వాళ్ళని జైలుకు పంపారనీ వేల్పుల రవికుమార్ అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) కింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో పి.అనురాధ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న భూక్యా శ్రీను, తండ్రి పాలు అను వ్యక్తి రాజీనామా చేసినట్లు ఆమె వెల్లడించారు.సదరు ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కి తిరిగి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలియజేశారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మార్చి 21వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మైలవరం మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పుల్లూరు గ్రామనివాసి అయిఉండాలని, 10 వ తరగతి(టెన్త్ పాస్/ఫెయిల్) చదివి ఉండాలని, అభ్యర్థుల వయస్సు 40 సంవత్సరాలు ఉండవచ్చు అని,అలాగే MGNREGS జాబ్ కార్డు కలిగి, ఏదైనా సంవత్సరంలో కనీసం 25 రోజులు ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టుకి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## చైర్ పర్సన్,కమిషనర్లను సత్కరించిన నందిగామ వాకర్స్



**నందిగామ,మార్చి 20 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నందిగామ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ ఈవి రమణ బాబులను ఘనంగా సత్కరించారు.నందిగామ వాకర్స్ అసోసియేషన్ వారు కోరిన వెంటనే వాకింగ్ ట్రాక్ పక్కన వీధి లైట్లు మరియు పార్క్ శుభ్రం చేయించినందుకు కృతజ్ఞతగా చైర్పర్సన్ కమిషనర్లను ఈ చిరు సత్కారం చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం పలికిన ఎస్ఐ పైడి బాబు



**కృత్తివెన్ను,మార్చి 20 (వార్తాప్రభ) :** భారతదేశంలో సిఐఎస్ఎఫ్ సర్వీస్ ను ప్రారంభించి 56 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిఐఎస్ఎఫ్ డిపార్ట్మెంట్ వారు దేశవ్యాప్తంగా సైకిల్ ర్యాలీని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు ఈ సందర్భంగా మార్చి 7వ తేదీ నుంచి కలకత్తా నుంచి సముద్ర తీర ప్రాంత జాతీయ రహదారి గుండా ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ గురువారం నాటికి 1400 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సి ఐ ఎస్ ఎఫ్ బృందం కృత్తివెన్ను చేరుకున్నది ఈ సందర్భంగా కృత్తివెన్ను చేరుకున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు ఘన స్వాగతం పలికారు కృత్తివెన్ను ఎస్సై ఏ పైడి బాబు మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ డిపార్ట్మెంట్ వారి సైకిల్ ర్యాలీ కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు 6500 కిలోమీటర్లు సాగుతుందని తెలిపారు దేశ ప్రజలలో సిఐఎస్ఎఫ్ డిపార్ట్మెంట్ వారి యొక్క భద్రత మరియు బలగాలపై అవగాహన కల్పించేందుకు ఈ సైకిల్ ర్యాలీని చేపట్టడం జరిగిందని తెలిపారు దేశ రక్షణ కోసం వారి యొక్క నిస్వార్థ సేవను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు

## గ్రామ పంచాయితీ కార్యాలయం - దొడ్డదేవరపాడు
## టెండర్ ప్రకటన

**తేది : 20-03-2025**

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, దొడ్డదేవరపాడు గ్రామ పంచాయితీ 2025-2026 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్టు పద్ధతిపై 3 (ముగ్గురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 3 (ముగ్గురు) వ్యక్తుల సప్లయి కొరుతూ 25-03-2025 వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీస్ పనివేళ అందు తెలుసుకొనగలరు.

| వ.నెం | పని వివరములు | టెండర్ కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు (ఒక సంవత్సర కాలము) | రూ.1000/- |
| 2) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు | - Do - | రూ.1000/- |
| 3) | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు | - Do - | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యత బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- సి.హెచ్.రామకృష్ణ**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ,దొడ్డదేవరపాడు**

**సం/- ఆర్.రాజశేఖర్**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ,దొడ్డదేవరపాడు**

## గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉరివి
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.16/2025** **తేది : 20-03-2025**

కృష్ణాజిల్లా, పెడన మండలం, ఉరివి గ్రామ పంచాయతీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.25.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 3) | పారిశుధ్యం నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

పంచాయితీ కార్యదర్శి గారి నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- పంచకర్ల సురేష్ బాబు**
**సర్పంచ్**
**ఉరివి గ్రామ పంచాయితీ**

**సం/- వెలగలేటి రత్నాకర్**
**కార్యదర్శి**
**ఉరివి గ్రామ పంచాయితీ**

## ప్రకటన

కృష్ణా జిల్లా పెడన మండలం కాకర్లమూడి గ్రామ కాపురస్తుడు అర్జా శ్రీనివాసరావు గారి కుమారుడు వెంకటేశ్వరరావు, కాకర్లమూడి గ్రామంలో DOC/ NO.408/1988 ఆర్ ఎస్ no 134-3 b 2.05 సెంట్లు భూమి కలదు.సదరు దస్తావేజు పోయినది. ఈ విషయము పై పెడన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించాము.4-7-2020 న సర్టిఫికెట్ కూడా పొందియున్నాము. సదరు వ్యక్తి నందమూరు విశాల సకార పరపతి సంఘం నందు రైతు నేస్తం రుణము కొరకు దరఖాస్తు చేసి ఉన్నారు. ఈ ఆస్తి మీద ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా నందమూరు విశాల సహకార పరపతి సంఘం సీఈఓ కు ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోపు తెలుపగలరు.

**సీఈవో నందమూరు విశాల సహకార పరపతి సంఘం. పెడన మండలం.**

## అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం పట్ల వై. సి. పి. నిరసన



**పెనుగంచిప్రోలు, మార్చి 20 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో డౌన్ సెంటర్, అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు వైసీపీ శ్రేణులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. గత మూడు రోజుల క్రితం మంగళవారం తెల్లవారుజామున లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం పసుపు కుంకుమలు సమర్పించుటకు అన్ని పార్టీల వారు ప్రభలు కట్టుకొని వస్తుండగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కూడలి సమీపంలో టీడిపి ఐ వైసీపీ వర్గీయులు మధ్యలో ఘర్షణలు జరిగాయి. పోలీసువారు ఏకపక్షంగా కేవలం వైసీపీ 30 మంది కార్యకర్తలు పైనే అక్రమంగా హత్యాయత్నం కేసులు (నాన్ బెయిల్) కట్టడం పై నిరసనగా పెనుగంచిప్రోలు బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజ్ఞాపన పత్రం సమర్పించి శాంతియుతంగా నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు.. అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు.....అన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగంలో రాక్షస పాలన పతాక స్థాయికి చేరింది.రాష్ట్రంలో అక్రమ కేసులు బనాయింపు తో కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు ఖండిద్దాం , ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులను అరెస్టు చేసి జైలుకు పంపించి వారి జీవితాన్ని నాశనం చేయడం కూటమి ప్రభుత్వ పెద్దలకు సంతోషంగా ఉందా. సూపర్ సిక్స్ అమలు లేదన్నారు. అక్రమ కేసులకు హద్దేలేదు.సంఘటన సమయంలో రెచ్చ గొట్టి రాళ్లు రువ్విన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తల పై కేసులు పెట్టడానికి పోలీసులు ఎందుకు భయపడుతున్నారు.. .పెనుగంచిప్రోలు అమ్మవారి జాతరలో ప్రభల ఊరేగింపులో జరిగిన ఘర్షణలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు.వైసీపీ కార్యకర్తల పై కేసు లు బనాయించడం దారుణం అధికా రపార్టీ నాయకులు పోలీసు లను అడ్డుపెట్టుకుని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు ఉన్నత విద్యావం తుల పై కేసులు పెట్టి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నా రన్నారు. వైసిపి వారిదే అన్నట్లుగా అభం శుభం తెలియని యువకుల ను కేసుల్లో ఇరికించారన్నారు. ఈ దుర్మార్గాన్ని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, బాధితులకు న్యాయం జరిగేలా పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చారు.అక్రమ కేసుల్లో ఇరుక్కున్న బాధితుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.వచ్చేది వైసిపి ప్రభుత్వమే, అసలు వడ్డీ కలిపి తిరిగి మీకు ఇస్తాం గుర్తుంచుకోండనీ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మార్చి 20 (వార్తాప్రభ) :** ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు.

## డాక్టర్ శ్రీహరి హత్య కేసులో సీబీసీఐడీ దర్యాప్తుతో దోషులను గుర్తించాలి

**● అసెంబ్లీలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**



**అవనిగడ్డ,మార్చి 20 (వార్తాప్రభ) :** గతంలో సంచలనం కలిగించిన అవనిగడ్డ డాక్టర్ కోట శ్రీహరి రావు హత్యోదంతం మరోసారి స్థానికంగా చర్చనీయాంశమైంది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దివంగత డాక్టర్ శ్రీహరి రావు హత్యోదంతాన్ని శాసనసభలో ప్రస్తావించి సిబిసిఐడి దర్యాప్తు వేగవంతం చేసి దోషులను గుర్తించాలని కోరడంతో హత్యకేసు ఉదంతం మరోమారు చర్చనియాంమైంది.దీనికి సంభందించిన వివరాలిలావున్నాయి. అవనిగడ్డలో డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు సమగ్ర దర్యాప్తు చేసి దోషులను పట్టుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య తరహాలోనే వైసీపీ ప్రభుత్వంలో 2020 నవంబర్ 27వ తేదీన అవనిగడ్డలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ కోట శ్రీహరిరావును దారుణంగా హత్య చేశారని తెలిపారు. ఆయన అప్పటి శాసన సభ్యుడు సింహాద్రి రమేష్ బాబుకు వ్యాపార భాగస్వామి కూడా అని తెలిపారు. డాక్టర్ శ్రీహరి ఇల్లు అటు ఎమ్మెల్యే ఇంటికి, డీఎస్పీ ఇంటికి సమీపంలో ఉంటుందన్నారు. కారణాలు ఏవో తెలియదు గానీ వైసీపీ ప్రభుత్వంలో ఆ కేసును దర్యాప్తు చేసిన పరిస్థితి లేదన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఏ విధంగా జరిగిందో అదే విధంగా డాక్టర్ శ్రీహరి హత్య జరిగిందని తెలిపారు. దారుణమైన ఆ హత్య జరిగిన తీరు చూసి అవనిగడ్డ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. రాత్రివేళ ఎవరైనా తలుపు తడితే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు కోసం వారి కుమార్తె డాక్టర్ సునీత పోరాడినా, డాక్టర్ శ్రీహరి కుటుంబ సభ్యులు పోరాడే పరిస్థితి లేక ఎన్నికలు అయ్యే వరకూ బయటకు వచ్చి తమకు ఈ అన్యాయం జరిగిందని చెప్పే పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో లేకుండా పోయిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అవనిగడ్డ వచ్చిన సమయంలో ఆయనకు నియోజకవర్గ ప్రజలు ప్లకార్డులు పట్టుకొని చూపుతూ డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు విచారణ చేయించాలని నినాదాలు చేయటంతో నాటి ఎన్నికల ప్రచార సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు గురించి ప్రసంగించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డాక్టర్ కోట శ్రీహరి కుమారుడు డాక్టర్ కోట ప్రవీణ్ తనను కలిసి డాక్టర్ శ్రీహరి హత్య కేసు దర్యాప్తు గురించి చెప్పారని తెలిపారు. తాను ఈ కేసు అంశాన్ని తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్ళగానే, ఆయన వెంటనే స్పందించి సీబీసీఐడీ విచారణకు ఆదేశించారన్నారు. డీజీపీ కూడా సీబీసీఐడీ విచారణ చేయిస్తామని 2024 జులై 30వ తేదీన ప్రకటించి కేసును సీబీసీఐడీకి పంపారని తెలిపారు. ఈ వార్త తెలుసుకుని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారని తెలిపారు. అయితే సీబీసీఐడీ వారు ఇప్పటివరకు దర్యాప్తు ప్రారంభించిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా డాక్టర్ శ్రీహరి హత్య కేసు విచారణ జరపకపోవటం చాలా విచారకరం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా సీబీసీఐడి విచారణ చేపట్టి శ్రీహరి హంతకులను పట్టుకుని నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వాలని కోరారు.

## ఘనంగా కాగిత వెంకటరావు జయంతి వేడుకలు





**పెడన,మార్చి 20 (వార్తాప్రభ) :** దివంగత నేత ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ కాగిత వెంకట్రావు జయంతి వేడుకలు గురువారంనాడు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కేంద్రం పెడనలో స్థానిక శాసనసభ్యులు వెంకట్రావు తనయుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి కాగిత ఎన్టీఆర్ చిత్రపటాలకు కృష్ణ ప్రసాద్ జడ్పీటీసీ అర్జా నగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పట్టణంలోని అమ్మా ఫౌండేషన్ లో టిడిపి నాయకులు శలపాటి వీర ప్రసాద్ శీరంప్రసాద్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గూడూరు మండలంలో కూడాడీసీ చైర్మన్ పోతన స్వామి నాయుడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కాగిత వెంకట్రావు తో తమ రాజకీయ ప్రయాణాన్ని నాయకులు గుర్తుచేసుకున్నారు

## సమిష్టి కృషి వల్లే కేసిబిఎస్ ప్రగతి సంస్థ అధ్యక్షుడు కోసూరి కేసిబిఎస్ సర్వసభ్య సమావేశం





**కాకినాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** ఖాతాదారుల తోడ్పాటు, ఉద్యోగుల సమిష్టి కృషి వల్లే ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సంస్థ వందేళ్లకు పైగా సమర్థవంతమైన సేవలు అందించగలుగుతోందని కేసిబిఎస్ చైర్మన్ కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సినిమా రోడ్ లోని కెవికె రావు ఆడిటోరియంలో గురువారం కేసీబీఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేనేజర్ చీమలకొండ గంగాధరం అతిథులను వేదికపైకి ఆహ్వానించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనను సభ ముందు ఉంచారు. ఆడిటర్ సభ్యుల ఆదాయపు పన్ను సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కోసూరి మాట్లాడుతూ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. కే సి బి ఎస్ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ కే సి బి ఎస్ ప్రగతిలో భాగస్వాములైన సభ్యుల వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా సంస్థ ప్రత్యేక దృష్టి సారించి ఉచిత వైద్య శిబిరాలతో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేసే సంస్థ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. సమావేశంలో కేసీబీఎస్ ప్రధాన కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ఒబిలి శెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి,కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య,, పెద్ద సంఖ్యలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నిధులు లభ్యతను బట్టి కేటాయింపులు జరుగుతున్నాయి-ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ

**● సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ● కొంతమంది సభ్యులు,అధికారులు గైర్హాజర్**










**జి.కొండూరు,మార్చి 20 (వార్తాప్రభ) :** మండల పరిషత్ కు వచ్చే నిధులు లభ్యతను బట్టి కేటాయింపులు జరుగుతున్నా యని ఎంపీపీ వేముల కొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం కమ్యూనిటీ భవనంలో గురువారం ఎంపీడీవో బి.వి.రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ సభ్యుల సమిష్టి కృషితోనే అభివృద్ధిని సాధించుకోగలమని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి కొంతమంది ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు గైర్హాజరు అవుతుండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఎ.ఈ ఈ నవీన్ కుమార్ ఈవో పిఆర్ అండ్ ఆర్ డి ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో మండల ప్రజా పరిషత్ నుంచి ఏ విధమైన సహాయ సహకారాలు అవసరమైనా తక్షణమే అందిస్తామన్నారు.అలాగే అందరికీ అందుబాటులో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా మంచినీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**కార్పొరేషన్ రుణాలను సద్వినియోగించుకోండి:** ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సబ్సిడీపై కార్పొరేషన్ రుణాలు అందజేస్తుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్, ఓసి అలాగే వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మరియు మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం గురించి ఈ నెల 22వ తారీకు లోపు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం ఉన్నదని తెలిపారు.అర్హత కలిగి వాళ్ళు దరఖాస్తు చేసుకునేలా అందరికీ తెలియజేయా లని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త ను విడివిడిగా సేకరించడం, ఆ చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలించడం చేయాలన్నారు.సభ్యులు కూడా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, తడి చెత్త పొడి చెత్త విడివిడిగా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించేటట్లు చూడవలసిందిగా సభ్యులను కోరారు.తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు ప్రస్తుతం జరుగుతున్న భూముల రీసర్వేల విధి విధానాలు గురించి సభ్యులకు, అధికారులకు వివరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని, అయితే ఈ పరీక్షలు రాసే క్రమంలో కొంతమంది విద్యార్థులు గైర్హాజర వుతున్నారని తెలిపారు.ఆ విద్యార్థులు ఎందుకు పరీక్ష రాయడం లేదో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వివరాలను తెలియజేయాలని మండల విద్యాశాఖ అధికారులను కోరారు.సభలో కొందరు సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొండపల్లి మేజర్ కాలువ అభివృద్ధి విషయమై ఎన్ఎస్పి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు స్పందించడం లేదని చెర్వు మాధవరం గ్రామ సర్పంచ్ సభలో తమ ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయండి:** పదేళ్ల నుంచి గడ్డమణుగు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు అన్నారు.ఎంపీ నిధులతో గ్రామాలకు మంచినీటి ట్యాంకులు అందించినప్పటికీ అవి వాడుకలో లేవన్నారు.ఈ వేసవిలో మంచినీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న లోయ గ్రామ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు.మంచినీటి సరఫరాకు పంచాయతీ నిధులు కాకుండా మండల పరిషత్ నిధులు కేటాయించాలని కోరారు.అంతకు ముందు వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి, నివేదికలను సభలో సభ్యులకు వివరించారు. నివేదించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివో కె. పుష్పలత, జి.కొండూరు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న తహాశీల్దార్





**మైలవరం,మార్చి 20 (వార్తాప్రభ) :** గుర్రం చెరువు కట్టపై చేపడుతున్న అక్రమ నిర్మాణాలను స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియా రెవిన్యూ సిబ్బందితో కలిసి గురువారం అడ్డుకున్నారు.గుర్రం చెరువు కట్ట ఎంత మేర అక్రమణకు గురయ్యిందో కొలతలు వేశారు. అయితే చెరువు కట్ట కొంత అక్రమణకు గురైనట్లు తహశీల్దార్ గుర్తించారు.త్వరలో ఆక్రమణ దారులకు నోటీసులు ఇస్తామని తెలిపారు.

## తాతకుంట్ల గ్రామ రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ

**● మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి**




**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమ ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, రీసర్వే డిటి భాస్కర్ ఆర్ ఐ సుజాత ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రీ సర్వే పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188